సూర్య
www.suryaa.com
15 వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 6 ఆగస్టు 2022 : పేజీలు 8

## వజ్రోత్సవ వేడుకలకు

# ఘనమైన ఏర్పాట్లు

### అధికారులతో మంత్రి తలసాని సమావేశం



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలను ఈనెల 9 నుండి 22 వ తేదీ వరకు అత్యంత ఘనంగా నిర్వహించేలా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృాఏద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం మాసాబ్ ట్యాంక్ లోని తన కార్యాలయంలో ఫిలిం డెవలప్మెంట్ శాఖ అధికారులు, ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు తదితరులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశానికి స్వాత్రంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు వజ్రోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ వేడుకలలో విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, యువతీయువకులు ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేసే విధంగా ఎంతో ఉత్సాహంగా పాల్గొనేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. మిగతా 2లో

## కాంగ్రెస్ వ్యూహరచన




కొంపల్లి మేజర్ న్యూస్ : అధికార టీఆర్ఎస్ పార్టీ దూకుడును ఎప్పటికప్పుడు కట్టడి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ వ్యూహానికి మరింత పదును పెడుతోంది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామాతో.. మునుగోడుకు బైపోల్ జరుగనుంది. మిగతా 2లో

## వరాలిచ్చే వరలక్ష్మికి పూజలు

### మేయర్ మేకల కావ్య



జవహర్ నగర్ మేజర్న్యూస్ (ఆగస్టు 05): శ్రావణ మాసం శుక్రవారం కావడంతో జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మేకల కావ్య తన కుటుంబ సభ్యులతో కలసి వారి నివాసంలో సర్వ శుభాలను, అష్టైశ్వర్యాలను ప్రసాదించే వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మే యర్ కావ్య ప్రవీణ్కుమార్ దంపతులు, మిగతా 2లో

# మోడల్ అంగన్వాడి కేంద్రం ప్రారంభం

### సకల సౌకర్యాలు కల్పించడం హర్షణీయం : మాగంటి గోపీనాథ్



రహ్మత్నగర్ , మేజర్ న్యూస్.. అంగన్వాడి కేంద్రంలో ఆధునిక వసతులు కల్పించడం హర్షనీయమని హైదరాబాద్ జిల్లా టీఆర్ఎస్ అధ్యక్ష్యులు, జూబ్లీహిల్స్ నియోజకవర్గం శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ పేర్కొన్నారు. రహ్మత్నగర్ డివిజన్ ఆరోగ్యనగర్ భస్తీలో 44 లక్షల నిధులతో నాట్కోట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన మోడల్ అంగన్వాడి కేంద్రాన్ని మిగతా 2లో



## కాంగ్రెస్ వ్యూహరచన

**మొదటి పేజి తరువాయి :** దీంతో మునుగోడు ఎపిసోడ్ తెలంగాణ రాజకీయాల్లో హాట్టాపిక్గా మారింది. కాగా శుక్రవారం మునుగోడు నియోజకవర్గం చుండూరులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకురాలు, కొంపల్లి మున్సిపల్ కౌన్సిలర్ కందాడి జ్యోత్స్న శివ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయి నేతలతో పాటు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. మునుగోడులో ఉప ఎన్నిక అనివార్యం కావడంతో కాంగ్రెస్ ముందుగా తన వ్యూహాన్ని పదును చేస్తూ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసింది.

## వజ్రోత్సవ వేడుకలకు ఘనమైన ఏర్పాట్లు

**మొదటి పేజి తరువాయి :** ఆగస్టు 15 వ తేదీన ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేలా ఇంటికో జెండాను అందజేయనున్నట్లు చెప్పారు. అందులో భాగంగా విద్యార్థులు అందరికీ మహాత్మాగాంధీ చరిత్రను తెలియజెప్పే, విద్యార్థి దశ నుండే దేశభక్తి ని పెంపొందించే విధంగా తెలుగు, హిందీ భాషలలో రూపొందించిన చిత్రాన్ని రాష్ట్రంలోని 2.77 లక్షల సీట్ల సామర్థ్యంతో ఉన్న 563 స్క్రీన్స్ లలో ప్రదర్శించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. విద్యార్థులను థియేటర్ లకు తీసుకెళ్ళే రవాణాఏర్పాట్లను కూడా ప్రభుత్వం చేపడుతుందని, అంతేకాకుండా వారికి ఉచితంగా వాటర్ బాటిల్స్, స్నాక్స్ అందించడం జరుగుతుందని చెప్పారు. ఇందులో భాగంగా విద్యాశాఖ అధికారులతో ఒక సమావేశం నిర్వహించి సమీక్షించాలని హోం శాఖ ప్రిన్స్ పల్ సెక్రెటరీ రావిగుప్తా ను మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో తెలంగాణ స్టేట్ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సునీల్ నారంగ్, కార్యదర్శులు అనుపమ్ రెడ్డి, దామోదర్ ప్రసాద్, ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ అద్యక్షులు బసిరెడ్డి, ఎఫ్ డిసి ఈడి కిషోర్ బాబు, యుఎఫ్ఓ, క్యూబ్ ప్రతినిధులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# మోడల్ అంగన్‌వాడి కేంద్రం ప్రారంభం

**మొదటి పేజి తరువాయి :** మాంగటి గోపీనాథ్ స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ నాట్కో ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు పేద,మధ్యతరగతి విధ్యార్థులకు, వారి కుటుంబాలకు ఎంతో మేలు కలిగించే విధంగా ఉన్నాయని తెలిపారు. ట్రస్ట్ ద్వార అభివృద్ధి చెందన బోరబండ ప్రభుత్వ పాఠశాలలో నేడు 3000 మంది విధ్యార్థులు అడ్మీషన్లు పొందడం హర్షించదగ్గ విషయం అని పేర్కొన్నారు. ఆరోగ్యనగర్ లోని 310 చదరపు గజాల ప్రభుత్వ స్థలాన్ని నాట్కోట్రస్ట్‌కు అప్పగించడంతో నేడు మన హైదరాబాద్ నగరానికి గుర్తింపు తెచ్చే విధంగా క్లాస్ రూములు, కిచెన్, పిల్లలు ఆడుకోవడానకి ఆట వస్తువులు లాంటి సకల సౌకర్యాలతో తొలి మోడల్ అంగన్‌వాడి కేంద్రాని నిర్మించి తమ పెద్ద మనుసును చాటుకున్నారని తెలిపారు. ఈ కేంద్రంలో విద్యూత్ సమస్య తలెత్తకుండా సౌరవిద్యూత్ సదుపాయం తోపాటు ఇక్కడకు వచ్చే మహిళలకు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆధునిక వసతులు కల్పించడం హర్షనీయం అని తెలుపుతూ నాట్కో ట్రస్ట్ సభ్యులను అభినంధించారు. ఈ కార్యక్రమంలో డబ్లూడీసీడీ కమీషనర్ దివ్య దేవరాజన్, హైదరాబాద్ జిల్లా వెల్ఫేర్ అధికారి అక్కేష్వర రావు, నాట్కోట్రస్ట్ సీఎస్ఆర్ కంటమి స్వాతి, ఐసీడీఎస్ రవిత, ట్రస్ట్ సభ్యులు రాంబాబు, మధన్, స్థానిక టీఆర్ఎస్ నేతలు మన్సూర్, శ్రీనివాస్, అబ్దుల్ ఘని, విజయ్ కిరన్, రవిశంకర్, షరీఫ్, ఫయాజ్‌ఖాన్, చోటు ఆరోగ్యనగర్ బస్తీ అధ్యక్షులు రవిందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాశీ, డిసోజ, రాములు, సలీం, లక్ష్మణ్, సురేందర్, ట్రస్ట్ స్టాఫ్ , అంగన్ వాడి టీచర్లు మరియు స్టాఫ్ పాల్గొన్నారు.

## వనస్థలిలో వైభవంగా వరలక్ష్మి వ్రతాలు

### ఆధ్యాత్మికతతో ఆనందం, ఆయురారోగ్యాలు

### బిఎన్ రెడ్డి నగర్ ఏరియా కమిటి సభ్యులు గంగం శివశంకర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః శ్రావణ మాస రెండో శుక్రవారాన్ని పురస్కరించుకొని వనస్థలిపురంలోని దేవాలయాలు భక్తులతో కిటకిట లాడాయి. మహిళలు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకొని అమ్మ వారి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, కుంకుమార్చలు నిర్వహించారు. ఎక్కువ సంఖ్యలో మహిళలు తమ ఇళ్లలో వరలక్ష్మి వ్రతాలు నిర్వహించి అమ్మ వారికి మొక్కులు తీర్చుకున్నారు. వరలక్ష్మి వ్రతం కార్యక్రమంలో భాగంగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ ఏరియా కమిటి సభ్యులు గంగం శివశంకర్ దంపతులు వరలక్ష్మి వ్రతం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ ఆధ్యాత్మితతో ఆనందం, ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. వరలక్ష్మి వ్రతం ఆచరించడం ద్వారా సిరి సంపదలు, సౌభాగ్యం లభిస్తాయని తెలిపారు. శ్రీ లక్ష్మీదేవి దిశ్య ఆశీస్సులతో ప్రజలంతా సిరి సంపదలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆ దిశగా అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని అమ్మ వారిని కోరుకున్నట్లు ఈ సందర్భంగా గంగం శివశంకర్ ఆకాంక్షించారు.

## ఆన్ మొబైల్ తన మొదటి త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది



హైదరాబాద్,మేజర్ న్యూస్ : మొబైల్ ఎంటర్టైన్మెంట్లో అంతర్జాతీయ అగ్రగామి అయిన ఆన్ మొబైల్ గ్లోబల్ లిమిటెడ్ (ఆన్ మొబైల్ ) 2022 జూన్ 30తో ముగిసిన 2023ఆర్థిక సంవత్సరం త్రైమాసికానికి, పూర్తి ఏడాదికి ఫలితాలను ప్రకటించింది. ఆన్ మొబైల్ సీఈఓ, ఎండీ సంజయ్ బావేజా మాట్లాడుతూ. ఈ ఏడాది మొత్తంగా, త్రైమాసికం పరంగా తమ సంస్థ పనితీరుతో తాము సంతోషంగా ఉన్నామన్నారు. తాము తమ దృష్టిని మొబైల్ గేమింగ్ పైకి మరల్చిన నేపథ్యంలో తాము పరివర్తన దశ ప్రయాణంలో ఉన్నామన్నారు. ఇది తాత్కాలికంగా లాభదాయకతను ప్రభావితం చేస్తోందన్నారు. తమ ఇతర కొత్త గేమింగ్ ప్రోడక్ట్ ఓ ఎస్ ఎం ఓ బీ 2 బీ ప్రస్తుత త్రైమాసికం నుంచి ఆదాయాన్ని సృష్టించడం ప్రారంభించిందన్నారు.

## ఫస్ట్ నేషనల్ జావెలిన్ త్రో (జిల్లాస్థాయి)ట్రయల్స్‌లో వెంగళరావునగర్ విద్యార్థుల ప్రతిభ

- రేపు హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లనున్న విద్యార్థులు
- కోచ్ అనిల్ తయ్యప వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్ః నగరంలోని నిజాం కాలేజీ గ్రౌండ్స్‌లో జరిగిన ఫస్ట్ నేషనల్ జావెలిన్ త్రో (అథ్లెటిక్ డిస్టిక్ సెలక్షన్స్) ట్రయల్స్‌లో వెంగళరావునగర్ డివిజన్‌కు చెందిన ట్రాక్ అండ్ ఫీల్డ్ కిడ్స్ అథ్లెటిక్ గ్రూప్ విద్యార్థులు ప్రతిభ చాటారు. కోచ్ అనిల్ తయ్యప ఆధ్వర్యంలో శిక్షణ పొందిన వీరు ఈ సెలక్షన్ పోటీల్లో తమదైన సత్తా చాటారు. వెంగళరావునగర్, యూసుఫ్‌గూడల నుండి పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటిన వీరిని కోచ్ అనిల్ తయ్యప తదితరులు శుక్రవారం జీటిఎస్ కాలనీ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో అభినందించారు. నిజాం కాలేజీలో జరిగిన పోటీల్లో అండర్ 14 బాలికల విభాగంలో జి.లక్ష్మి ప్రథమ స్థానంలో నిలిచింది. అండర్ 14 బాలుర విభాగంలో జి.సాయికిరణ్ రెడ్డి ప్రథమ స్థానంలో, అండర్ 16 బాలికల విభాగంలో షేక్ సనా ఫాతిమా ప్రథమ స్థానం, బి.సొగంది ద్వితీయ స్థానం, ఎం.వసుధరిణి తృతీయ స్థానంలో నిలిచారు. అండర్ 16 బాలుర విభాగంలో ఏ.సాయి విగ్నేష్ ప్రథమ స్థానంలో, అండర్ 18 బాలుర విభాగంలో బి.వరదరాజ్ ద్వితీయ స్థానంలో నిలిచి తమ సత్తా చాటారు. కాగా ఈనెల 7న హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి ఫస్ట్ నేషనల్ జావెలిన్ త్రో పోటీలకు జి.లక్ష్మి, జి.సాయికిరణ్ రెడ్డి, షేక్ సనా ఫాతిమా, ఏ.సాయి విగ్నేష్, బి.వరదరాజ్ తదితరులు ఎంపికైనట్లు కోచ్ అనిల్ తయ్యప తెలిపారు. వీరిని కోచ్ అభినందించి అన్ని పోటీల్లోనూ ఇదే క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని, తద్వారా తల్లిదండ్రులకు, గురువులకు, రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించి, ఆశీర్వదించారు.

## వరాలిచ్చే వరలక్ష్మికి పూజలు

**మొదటి పేజి తరువాయి :** టీఆర్ఎస్ జిల్లా నాయకులు మేకల అయ్యప్ప లక్ష్మి దంపతులు, యూత్ అధ్యక్షులు మేకల భార్గవరాం హరిక దంపతులు, పలువురు మహిళలు అమ్మవారికి హరతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. మహి ళలకు తాంబులాలు ఇచ్చారు. పూజాకార్యక్రమంలో డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పోరేటర్లు ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి, జమాల్‌పూర్ నవీన్‌కుమార్, బింగి లావణ్యగౌడ్, బల్లి రోజాగుప్త, ఆలూరి సంగీత, సంగారెడ్డి శారధరెడ్డి, మారగోని నాగరాణి, కోఆప్షన్ సభ్యురాలు శోభారెడ్డి, టీఆర్ఎస్ నాయకురాళ్లు ఇంద్ర, బుడిగే సవితగౌడ్, రెడ్డిశెట్టి నాగరాణి, రావులపల్లి వసంత, మౌనిక, మంజుల , పట్టణ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిరసన



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని నిజాంపేట్ స్మశాన వాటికలో శుక్రవారం నిజాంపేట్ అంబెడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి మద్దతు తెలపడానికి సీపీఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్, నిజాంపేట్ దళిత ఐక్యవేదిక చేర్మెన్ మేకల నాగేష్ మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాంపేట్ స్మశాన వాటికలో దళితలకు అన్యాయం జరుగుతుందని, అభివృద్ధి పేరుతో స్మశానలను మూసేస్తున్నారని అన్నారు. దానికి కమిషనర్ వత్తాసు పలకడం విడ్డూరమని అన్నారు. మోడల్ కార్పొరేషన్ పేరుతో దళితుల పూర్వీకుల సమాధులు కనపడకుండా అడ్డంగా గోడ కట్టడం సరికాదని అన్నారు. అభివృద్ధి పేరుతో ప్రక్కన ఉన్న సీఎమ్మార్ షాపింగ్ మాల్ కు పార్కింగ్ స్థలం కేటాయించలని పాలకవర్గం ప్రయత్నాలు చేస్తోందని, ఒకవేళ అలాంటివి జరిగితే పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేకల బాల కృష్ణ, బక్క మల్లేష్, బక్కదుర్గయ్య, గడ్డని నర్సింహ, తులసి ప్రేమ్ కుమార్, సీపీఐ నాయకులు ఆశి యాదగిరి, శివ కుమార్, దళిత సంఘం నాయకులు బక్క రాజు, బక్క రఘు, నిరుడు రవి, బక్క నిర్మలమ్మ, తులసి, పద్మ, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సినిమా ఇండస్ట్రీ బాగుపడాలి



### గోపరాజు రవి

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలుగు సినిమా బాగుపడాలని తెలుగురాజ్యం పార్టీ అధినేత ,కవి గోపరాజు రవి అన్నారు. సినిమాల్లో హింస, శృంగారం, సందేశ రహితం ,యువతకు మేలులేని సినిమాలు రావడం బాధాకర మని అన్నారు. సినిమాహాల్లో సామాన్యునికి అందని టిక్కెట్టు ధర బాధాకరమని అన్నారు. సినీహీరోల రెమ్యునరేషన్లు తగ్గించుకో వాలని కోరారు. సినిమా రంగం బలోపేతం కావాలని, అందుకు సినిమా దిగ్గజాలు ప్రేక్షకుల కేంద్రంగా ఆలోచించాలని, పెరిగిన సాంకేతిక ప్రగతి, సోషల్‌మీడియా, వె బ్ కల్చర్ లోకంలో సినిమాను రక్షించుకోవాల్సిన బాధ్యత సినీపరిశ్రమలోని అందరి పై ఉందని , షూటింగ్‌లు ఆపవద్దని వేలమంది దీనిపై ఆధారపడి సినీకార్మికులు, ఆర్టిస్టులు బతుకు తున్నారని అన్నారు. తొందరగా పరిష్కారాలు వెదికి, సమ్మెలు లేకుండా అందరి సంక్షేమం జరగాలని గోపరాజు రవి కోరారు.

# బాలలకు శ్రీకృష్ణ వేషధారణ పోటీలు

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః విజయమాధవి సేవా,సాంస్కృతిక అకాడమీ ఆధ్వర్యంలో 1-4యేళ్ళబాలలకు శ్రీకృష్ణవేషధారణపోటీలను నిర్వహిస్తున్నారు. శ్రీకృష్ణజన్మాష్టమిని పురస్కరించుకుని నిర్వహించే పోటీల్లో పాల్గొనేవారు 741 627 3368 నెంబర్‌కు సంప్రదించాలని నిర్వాహకులు విజయమాధవి, విధిసాయిజలు ఓ ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రులకు తమ పిల్లల్ని బాలకృష్ణునిగా చూసుకుని మురిసే ఈ సందర్భాన్ని వేడుక చేసుకునేందుకు ఈ అరుదైన జీవిత జ్ఞాపకానికి పారెంట్స్ ముందుకు వచ్చేందుకు అవకాశం, వేదిక కల్పిస్తున్నామని వారు తెలిపారు.

# ఆకెళ్ళ నాటక పోటీల ఫలితాలు విడుదల

ముషీరాబాద్/ రవీంద్రభారతి, మేజర్ న్యూస్ః విశ్వశాంతి కల్చరల్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆకెళ్ళ నాటకపోటీ ఫలితాలను ప్రకటించారు. వచ్చిన 78నాటకాల్లో ఉత్తమ నాటకాలను వివరించారు. సింహప్రసాద్ రాసిన నాటకానికి 50వేల బహుమతి ప్రకటించారు. శివప్రసాద్ నాటకం వెండి అంచులు నాటకం (30వేలు బహుమతి), పెద్దింటి అశోక్‌కుమార్ రచన మరణవార్త (20వేల బహుమతి), అద్దేపల్లి భరత్‌కుమార్ రచన ఆకలితో అగచాట్లు నాటకం, అనంతశయంలకు 5వేలు బహుమతి ప్రకటించారు. రవీంద్రభారతిలో జరిగిన విలేకరుల సమావేశంలో డా.కేవీ రమణాచారి (ప్రభుత్వసలహాదారు) ఈ వివరాలు తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

## ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

కల్వకుర్తి మేజర్ న్యూస్ : నియోజకవర్గ పరిధిలోని తలకొం డపల్లి మండలం దేవుని పడకల్ గ్రామ పంచాయతీలో కడామోని ఆగమయ్య అకస్మాత్తుగా మృఎతి చెందారు. స్థానిక గ్రామ సర్పంచ్ ద్వారా విషయం తెలుసుకున్న తలకొండపల్లి జడ్పీటీసి సభ్యులు ఉప్పల ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ దహన సంస్కారానికి 3వేల రూపాయలు తన అనుచరుల ద్వారా అందజేయడం జరిగింది, అదేవిధంగా స్థానిక గ్రామ సర్పంచ్ కాడమోని శ్రీశైలం 5వేల రూపాయలు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మూడావత్ రఘు నాయక్, అంబాజీ, క్రిష్ణయ్య, రమేష్ ,శ్రీను ,నర్సింహా, సత్తయ్య , సాయిలు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

కల్వకుర్తి మేజర్ న్యూస్ : నియోజకవర్గ పరిధిలోని వెల్దండ మండలం కోట్ర తాండ కి చెందిన ఇస్లావత్ కోటమ్మ అనారోగ్యంతో మృాతి చెందారు. శుక్ర వారం యువ నాయ కుడు శంకర్ నాయక్ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల్ వెంకటేష్ తన ట్రస్టు ద్వారా కోటమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపన్ని తెలియజేస్తూ 3 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు, ఈ కార్యక్రమంలో రంజిత్, వెంకటేష్ నాయక్, శంకర్, లక్ష్మణ్ నాయక్, సోమ్లా నాయక్, కృాఎష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి : సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆవుల సైదులు

కల్వకుర్తి మేజర్ న్యూస్ :రాజీ మార్గమే రాజమార్గమని, జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆవుల సైదులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13న కల్వకుర్తి కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ ఉన్నదని, ఇప్పటి వరకు ఉన్న కేసులు రాజీ పడొ చ్చున్నారు, చిన్న, చిన్న తగాదాలు, యాక్సిడెంట్లు, భూతగాదాలు, కోట్లాట, కొట్టుకున్నా కేసులు, చీటింగ్, చిట్ఫండ్ ,చిన్న చిన్న దొంగతనం కేసులను ఇరువురు పెద్దల సమక్షంలో కూర్చొని పరిష్కరించుకోవాలన్నారు,

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH).**
A.B.R.C.F. NO. 302 OF 2021
Between :
M/s. KAPIL CHITS (HYD) PVT. LTD. FSAT23J-41, CHAMPAPET BRANCH ...DISPUTANT
AND
Mr. G. GOPAL RAO & OTHERS ...OPPONENT
To,
1. Mr. Gandham Gopal Rao, S/o. Pochaiah, Aged About 57 Years, R/o. H No. 18-3-653/A/7, Ganest Nagar, Near Venkateshwara Swamy, Hyderabad.
2. Mr. Kothakapu Vishnuvardhan Reddy, S/o. Krishna Reddy, Aged About 30 Years, Occ: Pvt Employee, R./o. H No. 17-1-210/6/17, 2nd floor, Eshwar Towers, Santhoshnagar, Champapet, Hyderabad.
3. Mr. Vatnala Vamsheedhar, S/o. Shankaraiah, Aged About 30Years, Occ: Pvt Em-ployee, R/o. H No. 17-1-210/6/17, 2nd Floor, Eshwar Towers, Santhoshnagar, Champapet, Hyderabad.
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. 29,631/-. You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 23-08-2022 at 03:00 PM filing which the matter will be decided exparte in accordance with law.
By order of the court.
**B.SRIHARI,**
ADVOCATE, HYDERABAD.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH).**
A.B.R.C.F. NO. 514 OF 2019
Between :
M/s. KAPIL CHITS (HYD) PVT. LTD. FKBS01G-21, KHAIRATHABAD BRANCH ...DISPUTANT
AND
Mr. R. GANESH & OTHERS ...OPPONENT
To,
1. Mr. GANESH REGULABANDA, S/o. Venkat Rao, aged about: 37years, Occ: Detailer Emp Code IT1033 Mold Tek Technologies Ltd Plot No 700 Road No 36 Jubilee Hills Hyderabad, R/o. H No 10-1-539/1, NEAR TVS SHOWROOM, CHINTAL BASTHI, KHAIRATHABAD,TELANGANA.
2. Mr.PRASHANTH NALLAGUNTLA, S/o LAKSHMAN, aged about 32 years, Occ: Check-er Emp Code IT871 Mold-tek Technologies Ltd Plot No 700 Road No 36 Jubilee Hills Hyderabad, R/o. PNO.81, FNO.402, SRINIVASA NAGAR COLONY, NIZAMPET, HY-DERABAD, TELANGANA.
3. Mr.BIJESH PAVOOR, S/o RAMA CHANDRAN, aged about 32 years, Occ: Checker Emp Code-IT844 Mold-tek Technologies Ltd Plot No 700 Jubilee Hills Hyderabad, R/o. HNO:6-3-1023/A, KAPADIA LANE, SOMAJIGUDA, HYDERABAD,TELANGANA.
4. Mr.VENKATA RAO VINNA, S/o VEERA VENKATA SATYANARAYANA, aged about 33 years, Occ: Emp Code-IT1117 CAD Engineer Mold-tek Technologies Plot No 700 Road No 36 Ju-bilee Hills Hyderabad, R/o. HNO:7-1-276/42, NEAR SUPRABATH, BALKAMPET, Hyderabad,TELANGANA.
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. 7,881/-. You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 23-08-2022 at 03:00 PM filing which the matter will be decided exparte in accordance with law.
By order of the court.
**B.SRIHARI,** ADVOCATE, HYDERABAD.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH).**
A.B.R.C.F. NO. 393 OF 2019
Between :
M/s. KAPIL CHITS (HYD) PVT. LTD. FKBT14J-06, KHAIRATHABAD(M) BRANCH ...DISPUTANT
AND
Mrs. K. SAVITHRI & OTHERS ...OPPONENT
To,
1. Savithri Kommu, D/o. K. Dass, aged about 53 years, Occ: SGT, Domaguda Mandal, Jin-naram, Medak Dist., R/o. D. No. 102, Sristi Nivas, 2nd Floor, Padmanagar, Phase II, Chintal, Quthbullapur, Rangareddy Dist.
2. Victoria Rani Bandi, D/o. Jaya Rao B, aged about 55 years, Occ: SGT, Primary School, Mambapur, Jinraram, Medak Dist., R/o. SRT 1173, Sanathnagar, Hyderabad.
3. Shyamala Kondadi, S/o. Madhusudhan Rao K, aged about 49 years, Occ: SGT, PS Vailala, Jinnaram, Medak Dist., R/o. H. No. 5-4-58/28, Gayathri Nagar, Near Pochamma Temple, Kukatpally, Hyderabad.
4. Arogyamma Bereddy, S/o. Prakash Reddy B, aged about 45 years, Occ: SGT, PS Do-madugu, Jinnaram, Medak Dist., R/o. H. No. 4-169/1/31/1, Thirumala Enclave, Beside Reliance, Old Alwal, Secunderabad.
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. 6,459/-. You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 23-08-2022 at 03:00 PM filing which the matter will be decided exparte in accordance with law.
By order of the court.
**B.SRIHARI,**
ADVOCATE, HYDERABAD.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH).**
A.B.R.C.F. NO. 531 OF 2019
Between :
M/s. KAPIL CHITS (HYD) PVT. LTD. FSAT17F-27, CHAMPAPET BRANCH ...DISPUTANT
AND
Mr. K. RAVI & OTHERS ...OPPONENT
To,
1. MR. RAVI KURVA, S/O. NARSIMULU, AGED ABOUT: 37YEARS, OCC: HOME GUARD EMP ID 371 SRI KARMANGHAT HANUMAN DEVASTHANAM KARMANGHAT SAROOR-NAGAR MANDAL R R DIST TELANGANA, R/O. H NO 2562, SRI HANUMAN TEMPLE, KARMANGHAT R R DIST, HYD, TELANGANA.
2. MR.BALA KRISHNA KASIPETA, S/O:BALAIAH K, AGED ABOUT 30 YEARS, OCC: HOME GUARD EMP ID 439 SRI KARMANGHAT HANUMAN DEVASTHANAM KAR-MANGHAT SAROORNAGAR MANDAL R R DIST TELANGANA, R/O. H NO.2562, SRI HANUMAN TEMPLE, KARMANGHAT, HYD, TELANGANA.
3. MR.SWAMY SAWDAMONI, S/O:MALLAIAH S, AGED ABOUT 39 YEARS, OCC: SWEEPER SRI KARMANGHAT HANUMAN DEVASTHANAM KARMANGHAT SAROOR NAGAR MANDAL R R DIST TELANGANA, R/O. H NO.21-18/1, SARADA NAGAR, SAROORNAGAR, HYD,TELANGANA.
4. MR.PRAVEEN KUMAR DAVERSETTY, S/O:NARSING RAO D, AGED ABOUT 49 YEARS, OCC: JR ASST SRI KARMANGHAT HANUMAN DEVASTHANAM KARMANGHAT SAROORNAGAR MANAL R R DIST TELANGANA, R/O. F.NO.206 H NO.9-4-87, ADARSH RESIDENCY, CHAM-PAPET, HYD, TELANGANA.
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. 20,564/-. You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 23-08-2022 at 03:00 PM filing which the matter will be decided exparte in accordance with law.
By order of the court.
**B.SRIHARI,** ADVOCATE, HYDERABAD.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH).**
A.B.R.C.F. NO. 68 OF 2021
Between :
M/s. KAPIL CHITS (HYD) PVT. LTD. FKBM11H-07, KHAIRATHABAD BRANCH ...DISPUTANT
AND
Mrs. S. ANJALI & OTHERS ...OPPONENT
To,
1. Mrs. SALAGANJI ANJALI, W/o. Narsing Rao, aged about: 50years, Occ: Plantation Assistant Hmda Tarnaka, R/o. D No. 6-1-520/58, NEHRU NAGAR, KHAIRATHBAD, HYDERABAD, TELANGANA.
2. NARESH KUMAR SUKKA, s/o. YADAIAH S, aged about 32 years, Occ: Police Con-stable -5589, Emp Code. 2585006, Govt Of Telangana, Hyd, R/o. H NO. 6-1- 520/60, NEHRU NAGAR, KHAIRATHABAD, HYD, TELANGANA.
3. NARSIMHA RAJU DONTHULA, s/o. GOURI SHANKAR D, aged about 32 years, Occ: Dtdc Courier Senior Executive, Emp No. HF206/4, Somajiguda, R/o. H NO. 6-1- 520/19, NEHRU NAGAR COLONY, KHAIRATHABAD, HYD,TELANGANA.
4. ISMAIL SHAIK, S/o. ABIB SAHEB SHAIK, aged about 33 years, Occ: Police Constable -8835, Emp No. 2607950, Hyd City Police, R/o. H NO.8-1-284/679/2, OU COLONY, SHAIKPET, HYD, TELANGANA.
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. 24,124/-. You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 23-08-2022 at 03:00 PM filing which the matter will be decided exparte in accordance with law.
By order of the court.
**B.SRIHARI,**
ADVOCATE, HYDERABAD.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH).**
A.B.R.C.F. NO. 153 OF 2021
Between :
M/s. KAPIL CHITS (HYD) PVT. LTD. FKBM11H-29, KHAIRATHABAD BRANCH ...DISPUTANT
AND
Mr. A. MAHENDER & OTHERS ...OPPONENT
To,
1. Mr. MAHENDER AKULA, S/o. Satyanarayana, aged about: 46years, Occ: Attender, Emp. Id. 3214, O & M Division IV, S.R. Nagar, Hyderabad Metropolitan Water Sup-ply & Sewerge Board, Khairathabad, Hyderabad., R/o. 18-7-466/2/A/A/A/10, AMBIKA NAGAR, UPPUGUDA, HYDERABAD, TELANGANA.
2. SATISH KUMAR POLAD, S/o. VENKATASWAMY P, aged about 41 years, Occ: Office Subordinate, Emp. Code. 2570154, Agriculture Department, Ranga Reddy Dist., R/o. H.NO.18-7-614/125/1, UPPUGUDA, HANUMANNAGAR, Hyderabad, TELAN-GANA.
3. PRUTHRI RAGHAVENDRARAJ TIRUCHANAPALLY, S/o. NATRAJ PRUTHRI RAJ T, aged about 42 years, Occ: Assistant (P &A), Emp. Id. 2752, O & M Division V, Narayanguda, Hyderabad Metropolitan Water Supply & Sewerge Board, Khairathabad, Hyderabad., R/o. FLOT NO.303, DEW-DROPS APRTS, NARAYANAGU-DA, HYDERABAD, TELANGANA.
4. ANAND KUMAR ASHUPATI, S/o. YELLAIAH A, aged about 36 years, Occ: GPE(W/S)), Emp. Id. 0426, O & M Division I, Goshamahal, Hyderabad Metropolitan Water Supply & Sew-erge Board, Khairathabad, Hyderabad., R/o. H.NO.18-3-401/A, BARAGINAGAR KANDIKAL-GATE, CHARMINAR, HYDERABAD,TELANGANA.
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. 31,408/-. You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 23-08-2022 at 03:00 PM filing which the matter will be decided exparte in accordance with law.
By order of the court.
**B.SRIHARI,**
ADVOCATE, HYDERABAD.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH).**
A.B.R.C.F. NO. 102 OF 2021
Between :
M/s. KAPIL CHITS (HYD) PVT. LTD. FAPL15J-20, YOUSUFGUDA BRANCH ...DISPUTANT
AND
Mr. P. PULLAPA & OTHERS ...OPPONENT
To,
1. Mr. PULLAPPA PUJARI, S/o. S/o Chennappa P, aged about: 41years, Occ: Propri-etor S S Constructions Hyderabad Business, R/o. H.NO.8-2-269/19/35, ROAD NO-2 Indira Nagar, Banjara Hills, HYDERABAD, TELANGANA.
2. RAJU MALLEPALU, S/o. KULLAYAPPA M, aged about 35 years, Occ: Consultant Unisys India Pvt Ltd. DLF Building Gachibowli Hyderabad, R/o. H NO. 27-16/13, KRUPA COMPLEX, NEREDMET MALKAJGIRI, Hyderabad, TELANGANA.
3. SRINIVAS DONTHULA, S/o KRISHNAIAH D, aged about 42 years, Occ: Business - Contractor, R/o. Plot NO.28 Flat NO.203, AKASH NAGAR, NEW BOWENPALLY, Se-cunnderabad, TELANGANA.
4. SWAMY CHATARLA, S/o RAMASWAMY CH, aged about 43 years, Occ: Business - Proprietor Divya Fabrication Works Erragadda, Hyderabad, R/o. P NO.170/B Flat no 301, 3rd Floor DIVYA ARCADE, MOTHI NAGAR, Hyderabad, TELANGANA.
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. 32,937/-. You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 23-08-2022 at 03:00 PM filing which the matter will be decided exparte in accordance with law.
By order of the court.
**B.SRIHARI,**
ADVOCATE, HYDERABAD.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH).**
A.B.R.C.F. NO. 47 OF 2021
Between :
M/s. KAPIL CHITS (HYD) PVT. LTD. FPGS12F-08, PANJAGUTTA BRANCH ...DISPUTANT
AND
Mr. A. VENKATA NARAYANA PRASAD & OTHERS ...OPPONENT
To,
1. Mr. VENKATA NARAYANA PRASAD AVULA, S/o. S/o Pandu Ranga Rao, aged about: 47years, Occ: Senior Support Manager Emp No. V032, Shriram Value Services Ltd, R/o. H.NO. 3-10-20-70, RTC COLONY NEAR E-SEVA, RAMANTHAPUR AMBERPET, HYD, TELANGANA.
2. DIVYA NAGA SATYA KALYANI SREEPADA, w/o. PRABHAKAR S, aged about 38 years, Occ: Senior Executive Emp No K01031, Shriram Life Insurance Gachibowli, R/o. F NO.G-1, SUBBA LAXMI APRT, KOTHAPET, HYD, TELANGANA.
3. NAGA SIVA RANI BADDHAPU, w/o NAGESHWAR RAO B, aged about 39 years, Occ: Deputy Manager, Emp No. N01217, Shriram Life Insurance Gachibowli, R/o. P NO.104 H.NO.2-22, KKP GOLDEN CLAVE, ATTAPUR, HYD, TELANGANA.
4. LAKSHMAN BHARGAV ALLAPARTHY, S/o. GOWRUI SHANKAR A, aged about 31 years, Occ: Senior Executive, Emp Code. 37741, Aviva Life Insurance Company India Ltd Gurgaon, R/o. P No. 39, SIRI NAGAR COLONY, LBNAGAR, HYD, TELANGANA.
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. 30,592/-. You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 23-08-2022 at 03:00 PM filing which the matter will be decided exparte in accordance with law.
By order of the court.
**B.SRIHARI,**
ADVOCATE, HYDERABAD.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH).**
A.B.R.C.F. NO. 85 OF 2021
Between :
M/s. KAPIL CHITS (HYD) PVT. LTD. FSAT22J-40, CHAMPAPET BRANCH ...DISPUTANT
AND
Mr. M. BABU & OTHERS . ..OPPONENT
To,
1. Mr. Babu Muthyala, S/o. Jangaiah, aged about 47 years, Occ: A.E/CBD/Azamabad Division, Emp Id. 01046976, T.S.S.P.D.C.L City-II, V.S.T Hyd, R/o. H no. 8- 43/9/2/1/A, Plot No. 88, Alekhya Residency Balaji Hills, Boduppal, R Rdist., Telan-gana.
2. Mr. Venkataiah Rasamoni, S/o. Jangaiah Rasamoni, Aged about 49 years, Occ: Sr. Commando Traingin Wing Grayhounds, Emp No. 1267, Rajendranagar, R/o. H No. 98, Block No. 94, Police Line, Yousufguda, Hyd, Telangana.
3. Mr. Ramesh Pagadala, S/o. Manaiah Pagadala, Aged about 35 years, Occ: Jr. Line-man, Emp Id. 1078718, T.S.S.P.D.C.L Rajendranagar Division, R R Dist., R/o. H No. 122, Nethajinagar Colony, Gulmohan Park, Nallgundal, Sherlingampally, R R Dist., Telangana.
4. Mr. Venkateshwar Rao Gundaboina, S/o. Anjaiah Gundaboina, Aged about 43 years, Occ: Lineman/cbd/Azamabad, Emp Id. 01047012 Division T.S.S.P.D.C.L Hyd, R/o. H No. 1-1-379/119, SRT-46, Jawahar Nagar, Chikkadpally, Hyd, Telan-gana.
5. Mr. Jagannadham Dekonda, S/o. Narayana D, aged about 53 years, Occ: A.E/C.B.D/ Azamabad Emp Id. 01043632 Division T.S.S.D.C.L HYD, R/o. H No. 19-61/1, V.V.Nagar, Dilsukhnagar, Hyd, Telangana.
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. 17,632/-. You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 23-08-2022 at 03:00 PM filing which the matter will be decided exparte in accordance with law.
By order of the court.
**B.SRIHARI,**
ADVOCATE, HYDERABAD.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH).**
A.B.R.C.F. NO. 64 OF 2021
Between :
M/s. KAPIL CHITS (HYD) PVT. LTD. FKBT02G1-14, KHAIRATHABAD BRANCH ...DISPUTANT
AND Mrs. G. ASHWINI & OTHERS ...OPPONENT
To,
1. Ms. ASHWINI GADDAM, D/o. D/o. Narsing Rao, aged about: 31years, Occ: Execu-tive Hr Emp No.66707 OSI Systems Private Limited., R/o. H.NO.8-3-231/F/13, SRI KRISHNA NAGAR, NEAR DURGA TAILOR YOUSUFGUDA, HYD, TELANGANA.
2. PRAVEEN KUMAR PASULA, s/o BALAIAH P, aged about 38 years, Occ: Attender Emp Code. 2569625, Tribal Welfare Department, R/o. H NO. 8-2-960/21, SUKHDEV NAGAR ROAD NO 4, BANJARAHILLS, HYD, TELANGANA.
3. NARSING RAO GADDAM, s/o BHOOMAIAH G, aged about 56 years, Occ: Business, R/o. H NO. 8-3-231/F/13, SRI KRISHNA NAGAR NEAR DURGA TAILOR, YOUSUFGUDA, HYD, TELANGANA.
4. Mr. S. Jeevan Reddy, S/o. Narsimha Reddy, Aged about 40years, Occ: Private Em-ployee, R/o. H No. 6-2938/39, Flot No.204, 2nd Floor, Purani Plaza, Khairathabad, Hyderabad, Telangana.
5. Mr. Md. Azam, S/o. Rajjabali, aged about 40years, Occ: Private Employee, R/o. H No. 6- 2938/39, Flot No.204, 2nd Floor, Purani Plaza, Khairathabad, Hyderabad, Telangana.
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. 15,356/-. You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 23-08-2022 at 03:00 PM filing which the matter will be decided exparte in accordance with law.
By order of the court.
**B.SRIHARI,**
ADVOCATE, HYDERABAD.

# తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్మెన్‌గా దీపికారెడ్డి బాధ్యతలు స్వీకరణ





ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్మెన్‌గా ప్రముఖ అంతర్జాతీయ నర్తకి దీపికారెడ్డిని రాష్ట్రప్రభుత్వం నియమించింది. రవీంద్రభారతి ప్రాంగణంలోని కార్యాలయంలో దీపికారెడ్డి పదవీబాధ్యత స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. తనకు ఈ పదవిని ఇచ్చినందుకు సీఎం కేసీఆర్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తనపై మరింత బాధ్యత పెరిగిందని, తెలంగాణలో ఈ రంగంలో మరింత అభివృద్ధికి తాను కృషిచేస్తానన్నారు. గ్రామాలలో సైతం కళల పట్ల ప్రేమను పెంచేందుకు ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ప్రపంచవ్యాప్తంగా మన సాంస్కృతిక కళలు సంగీం,నాటకం ఇతర కళారూపాలు ప్రశస్తిని పొందుతున్నాయన్నారు. సాంకేతిక అవకాశాలను అందిపుచ్చుకుని ఇటీవల మరింతగా ఈ కళలు వర్ధిల్లుతున్నాయని, కళాకారులు ముందున్నఅవకాశాలను సద్వినియోగం చేసుకుని ఎదగాలని, దేశ, రాష్ట్ర సంస్కృతి వైభవాన్ని , వారసత్వాన్ని నిలపాలని, వ్యాప్తి చేయాలని దీపికారెడ్డి సూచించారు. తెలంగాణ వ్యవసాయశాఖా మంత్రి నిరంజన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రప్రభుత్వసలహాదారు డా.కేవీ రమణాచారి , తెలంగాణ సాహిత్యఅకాడమీ అధ్యక్షులు జూలూరు గౌరీశంకర్, తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ డైరెక్టర్ డా.మామిడి హరికృష్ణ , తెలంగాణ సంగీత నాటక అకాడమీ కార్యదర్శి వసుంధరలు పాల్గొని అభినందించారు.

# 343 సర్వే నెంబర్‌కి 43 రైతులు

## - సాహితి ఇన్ఫ్రా కి ఒక ఎకరా మాత్రమే - ఎంతమందిని మోసం చేస్తారు.... చట్టం వీరికి పని చేయదా



సిటీ క్రైమ్ మేజర్ న్యూస్ ::సాహితీ ఇన్ఫ్రా రియల్ ఎస్టేట్ వారు చెబుతున్న దాంట్లో ఎంత నిజముంది, బాధితులను మెప్పించడానికి తప్ప వారి దగ్గర సరైన సమాధానం లేదు, ఎందుకంటే వారికి లాండే లేదు. ఒక్క ఎకరా ఉన్నట్టు రెవెన్యూ ధరణి రికార్డుల్లో పొందుపరిచి ఉంది. 343 సర్వే నెంబర్లు ఉన్న మొత్తం లబ్ధిదారుల వివరాలు చూస్తే, జీరిపేటి యాదగిరి రెండు ఎకరాలు, వి వెంకట్రావు మూడెకరాలు, కాసిం నాలుగు ఎకరాలు, అబ్దుల్లా 10 గుంటలు, వజెండ్ల బసవపూర్ణారావు రెండెకరాల 30 కుంటలు. సిర్పూర్ అభిలాష్ 10 గుంటలు, సాహితీ ఇన్ఫ్రా ఒక ఎకరా ,ట్విట్ లైట్ప్రాపర్టీస్ 1 ఎకరా, ఓ మిక్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ రెండెకరాలు, ఎన్ అనంతరావు ఒక ఎకరా ఎనిమిది గంటలు, పీల సునీత 32 కుంటలు, ఎల్ లోకేశ్వరరావు 5 ఎకరాలు, నబియా అలీ మూడు ఎకరాల ఏడు గుంటలు, సయ్యద్ నూర్ అహ్మద్ మూడెకరాల 8 గుంటలు, అంజు మబిన్ మూడెకరాల ఏడు గంటలు, ఐజి స్పెషల్ టాస్క్ ఫోర్స్ 70 ఎకరాలు, ముడువు రవీందర్ రెడ్డి 3 ఎకరాలు, ముడువు రోహిత్ రెడ్డి ఒక ఎకరా, హరేంద్ర రెడ్డి ముడువు ఒక ఎకరా, ఎం వెంకటమ్మ నాలుగెకరాల 35 గుంటలు, ఎం భాస్కర్ రెడ్డి నాలుగెకరాల 34 గుంటలు, ప్రభుత్వ భూమి 109 ఎకరాల మూడు గుంటలు, సమీర్ అహ్మద్ 15 గుంటలు, సయ్యద్ నజీర్ మూడు గుంటలు, సయ్యద్ నజీర్ 15 గుంటలు, సయ్యద్ రసీదు హైదర్ 15 గుంటలు, సయ్యద్ నజీర్ 2 గుంటలు, నరేష్ నకేషన్ 14 గుంటలు, శేషనారాయణ ఒక ఎకరా 13 గుంటలు, మహి పార్టీలక్ష్మణ్ ,ఒక ఎకరా 14 గుంటలు, బసవేశ్వర్ దయాల్ గుప్తా ఒక ఎకరా 13 గుంటలు, .1.13 , 2.10, జై జైపాల్ రెండెకరాల 9గుంటలు జై రాములు రెండు ఎకరాల 9 గుంటలు, జె కృఎష్ణ రెండు ఎకరాల 10 గుంటలు, జె యాదగిరి రెండెకరాల 10 గుంటలు ప్రభుత్వ భూమి నాలుగెకరాల 35 గుంటలు,ఈ విధంగా భూమి దాదావు 43 మంది రైతుల పేరిట ప్రభుత్వం పేరిట ధరణిలో రాయబడింది మరి సాహితీ కు ఉన్నది ఒకే ఎకరా భూమి మరి ఈ భూమితో 30 ఎకరాల భూమి కొని 1500 మంది బుకింగ్ దారులకు ఏం సమాధానం చెబుతారు

# 'లైబ్రరీ నిర్మాణం అభినందనీయం'-గూడూరు హేమలతారెడ్డి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః భువనగిరి జిల్లాచ బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో 'జీసీఎన్ఆర్ మెమోరియల్ ట్రస్టు'చైర్మెన్ శ్రీమహేందర్‌గూడూరు ఆధ్వర్యంలో 50లక్షలతో నర్సింహారెడ్డి మెమోరిలయ్ లైబ్రరీని భువనగిరిలో నిర్మించడం అభినందనీయమని చైర్మెన్ మహేందర్‌గూడూరుని .గూడూరు హేమలతారెడ్డి (రాష్ట్ర భాషాసాంస్కృతిక శాఖ ఉద్యోగిహైదరాబాద్ )అభినందించారు. పదోతరగతి ఫెయిలైన విద్యార్థులను పరీక్షలు రాయించి ,శిక్షణ ఇచ్చి ఉన్నత చదువులు చదువుకునే వీలును కల్పించేందుకు చేస్తున్న ప్రణాళికలు గొప్పవని, ఉమ్మడి నల్గొండ జిల్లానే కాక తెలంగాణవ్యాప్తంగా ఈ సేవలను విస్తరించే ఆలోచన గొప్పదని ఆమె అన్నారు. భువనగిరి జిల్లాలో జరిగిన లైబ్రరీ ప్రారంభానికి విద్యామంత్రి సబితాఇంద్రారెడ్డి,రాష్ట్రగ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు అయాచితం శ్రీధర్‌రెడ్డిలతో పాటు పైళ్ళశేఖర్‌రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే, కలెక్టర్ పమేలా కే.జనార్ధనరెడ్డి,పాల్గొన్నారు.గూడూరు హేమలతారెడ్డి (గూడూరు శ్రీనివాసరెడ్డితనయ, రాష్ట్ర భాషాసాంస్కృతిక శాఖ ఉద్యోగిహైదరాబాద్)పాల్గొన్నారని తెలిపారు.

# జవహర్ నగర్‌లో భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం



జవహర్ నగర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 05)ః వరలక్ష్మి వ్రతాన్ని జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో శుక్రవారం మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అమ్మవారి ఆలయాలు శ్రావణ మాసం శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం కావడంతో భక్తులతో నిండిపోయాయి. మహిళలు ఇళ్లలో అమ్మవారిని కొలువుదీర్చి పూజలు చేశారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. లక్ష్మిదేవికి పండ్లు, మిఠాయిలు, పిండి వంటలను సమర్పించి సిరిసంపదలు, సౌభాగ్యంగా ఉండేలా అమ్మవారిని పూజించారు. కార్పోరేషన్ మేయర్ మేకల కావ్య బృందావన్‌కాలనీలోని నివాసంలో కుటుంబీకులు మహలక్ష్మి అమ్మవారి ప్రతిమలను అందంగా అలంకరించి వ్రతాన్ని నోచుకున్నారు. మేయర్ నివాసంలో నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో టీఆర్ఎస్ జిల్లా నాయకులు మేకల అయ్యప్ప, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పోరేటర్లు , కోఆప్షన్ సభ్యులు, మహిళలు పూజల్లో పాల్గొన్నారు. పలువురి మహిళలకు పసుపు, కుంకుమ, కొత్త బట్టలను మేకల కావ్య అందజేశారు.

## మేయర్ కావ్య నివాసంలో ఘనంగా పూజలు



# పిల్లలు, గర్భిణీ మహిళలపై మంకీ పాక్స్ ప్రభావం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ ఃఇటీవల మంకీ పాక్స్ వైరస్ వ్యాప్తి గురించి వార్తలు వెలుపడడం ప్రజలలో ఆందోళన కలిగించింది. పిల్లల విషయానికి వచ్చేసరికి తల్లితండ్రులలో ఆందోళన ఎక్కువగా ఉంటుంది, అయితే అనవసరంగా ఆందోళన చెందడానికి ముందు ఈ కొత్త వైరస్ యొక్క వ్యాప్తి గురించి కొన్ని ప్రాథమిక వాస్తవాలను తెలుసుకోవడం ఎంతో ముఖ్యం.మంకీ పాక్స్ అనేది హ్యాండ్, ఫుట్ అండ్ మౌత్ డిశీజ్ లేదా మీజిల్స్ మరియు చికెన్-పాక్స్ వంటి ఇతర వైరస్‌లలో ఉండే సాధారణమైన అనేక లక్షణాలను కలిగి ఉంటుంది మరియు సరైన రోగ నిర్ధారణ కోసం శిశువైద్యుడిని సంప్రదించడం ఉత్తమం. ఈ వైరస్ అంటువ్యాధి, మరియు సాధారణంగా సన్నిహిత శారీరక సంబంధం కలిగివుండడం ద్వారా వ్యాపిస్తుంది. వ్యాధి బహిర్గతం అయిన తర్వాత, లక్షణాలు స్పష్టంగా కనిపించడానికి 5 రోజుల నుండి 3వారాల వరకు పట్టవచ్చు.పిల్లలు ఈ వైరస్ బారిన పడవచ్చు అయినప్పటికీ, దాదావు పిల్లలలో ఈ వ్యాధి ప్రమాదం తక్కువే అని చెప్పవచ్చు,కనుక తల్లిదండ్రులు ఆందోళన చెందనవసరం లేదు.లక్షణాలు

# 7న ఉచిత యోగ కార్యక్రమం



సోమాజిగూడా/మేజర్ న్యూస్:ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక గురువులు, పూజ్యులు శ్రీ శ్రీ శ్రీ ఆత్మానందమయి అమ్మగారు స్వయంగా అనుగ్రహిస్తున్న సుషుమ్న క్రియా యోగ దీక్షా కార్యక్రమాన్ని ఆగస్టు 7 వ తారీకు 2022, ఆదివారం సాయంత్రం 5:00 గంటలకు హైదరాబాద్ శిల్ప కళావేదికలో ఏర్పాటు చేసింది దివ్య బాబాజీ సుషుమ్న క్రియా యోగ ఫౌండేషన్. సుషుమ్న క్రియా యోగ ఫౌండేషన్ అంతర్జాతీయ ఆధ్యాత్మిక సేవా సంస్థ.శుక్రవారం నాడు బేగంపేట లోని పర్యాటక భవనం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రశాంతి, శృఎతి కీర్తి జొన్నలగడ్డ, ఉజ్జిని శ్రీ లక్ష్మి, ప్రభార రెడ్డి, నరహరి వేణుగోపాల్ రెడ్డి మరియు ఉజ్జిని సుధా వివరాలు వెల్లడించారు.పూజ్యశ్రీ అత్మానందమయి అమ్మగారు సుషుమ్న క్రియా యోగ సాధనకు సంబంధించిన అనేక సూక్ష్మాలను ఈ కార్యక్రమంలో తెలియజేస్తారు. ఒత్తిడిని తట్టుకోగల శక్తి, నైపుణ్యం, మానసిక ప్రశాంతతను కలుగజేసే చాలా ప్రభావంతమైన ప్రక్రియ ఈ సాధన. సుషుమ్న క్రియా యోగ సాధన ద్వారా శారీరక, మానసిక, భావపూర్ణ, సామాజిక, ఆధ్యాత్మిక స్వస్థతను సాధించవచ్చు. సుషుమ్న క్రియా యోగ అంతర్ చైతన్యాన్ని, ఉత్సాహాన్ని, ప్రేరణను, అందించటంతో పాటు, ఆరోగ్యవంతమైన జీవనానికి నాంది పలుకుతుంది. ఒత్తిడిని నివారించి, సామర్థ్యాన్ని, నేర్పును పెంపొందిస్తుంది. ప్రతి ఒక్కరు ఎంతో సులభంగా సాధన చేయగల మహత్తర ప్రక్రియ ఇది.ఎంతో మంది ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరవుతారు.ఈ కార్యక్రమానికి అందరికీ ఉచిత ప్రవేశం ఉందని నిర్వాహకులు తెలియజేశారు.

# ఫ్యాషన్..మెరిసెన్

## సూత్ర కర్టైన్ రైజర్‌లో సందడి చేసిన మోడళ్లు



జూబ్లీహిల్స్,(మేజర్ న్యూస్): సుందరీమణులు తమ అంద చందాలతో హొయలొలికించారు. వయ్యారాల నడకలతో ఆకట్టుకున్నారు. సూత్ర - ఇండియన్ ఫ్యాషన్ ఎగ్జిబిషన్ ఈ నెల 9, 10 వ తేదీల్లో బంజారాహిల్స్ లోని తాజ్ క్రిష్ణాలో జరుగుతుంది. ఇందుకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జాయ్ స్ లైఫ స్టైల్ స్టూడియోలో శుక్రవారం జరిగింది. నటి, మాజీ మిస్ ఛత్తీస్ గఢ్ (పంజాబన్) హినా మోడళ్లతో కలిసి సందడి చేశారు. అనంతరం నిర్వహించిన షో లో మోడళ్లతో కలిసి విభిన్న ఇండియన్, ట్రెడిషనల్ , వెస్ట్రన్ కలెక్షన్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా హీనా మాట్లాడుతూ నగరం ఫ్యాషన ప్రియులకు పెట్టింది పెరన్నారు. అత్యుత్తమ, ప్రస్తుత ఫ్యాషన్ ట్రెండుకు అనుగుణమైన సేకరణలతో భారతీయ దుస్తులు, డిజైనర్ , వెస్ట్రన్ వేర్ మరియు ఇండియన్ అప్పారెల్, హ్యాండ్లూమ్స్, డిజైనర్ జ్యువెలరీ తో పాటు గృహోపకరణాలు, పాదరక్షలు వంటి వేలాది రకాల ఉత్పత్తులు ఒకే వేదికలో ఏర్పాటు చేశామని సూత్ర నిర్వాహకులు తెలిపారు.

# హిందుత్వాన్ని కించపరిచే సినిమాలను అడ్డుకుంటాం



సోమాజిగూడా/మేజర్ న్యూస్: ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో హిందుత్వాన్ని అవమానపరిచేలా సన్నివేశాలు చిత్రీకరిస్తూ ద్వంద్వార్థాలు ప్రతిధ్వనించేలా డైలాగులు రచిస్తున్నారు. ఇది ముమ్మాటికీ క్షమించరానిదని, దేవీదేవతల విషయంలో వారి వేషధారణ విషయంలో అనేక విధాలుగా అసభ్య రీతిలో పదాలను ఉపయోగిస్తున్న చిత్ర సన్నివేశాలను తెరపైకి ఎక్కిస్తున్నారు ఇది పూర్తిగా హిందు సమాజ అభిప్రాయాలను కించపరచడమే అని రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాల స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మీడియా మాట్లాడుతూ బుల్లితెరపై చిత్రీకరించే సీరియల్స్ లో కూడా దేవతలను కించపరిచే చిత్రీకరణలు చేస్తున్నారని అన్నారు. ఇటీవల కాలంలో అన్నమయ్య పాటపై కూడా అసభ్య రీతిలో చిత్రీకరణ జరిగింది. ఒకపరి ఒకపరి అంటూ భగవంతుడిని కీర్తించే సన్నివేశాలను అసభ్య రీతిలో చిత్రీకరించి వెంకటేశ్వర స్వామిని అవమానించేలా ప్రవర్తించారు. దీనిపై సమాజంలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో కాస్త వెనక్కి తగిన విషయం గమనించాము. అయితే హిందుత్వాన్ని హిందూ దేవీ దేవతలను, హిందూ సంప్రదాయాలను అగౌరపరిచే చర్యలు నేడు ఓ ఫ్యాషన్ గా తీసుకొని చిత్ర పరిశ్రమ వారు ఆధ్యాత్మికతపై దాడికి దిగుతున్నారు. కోట్లాదిమంది హిందువుల మనోభావాల ను గాయపరుస్తూ.. వినోదాల కోసం డైలాగులు రాసుకుంటున్నారు. భావ ప్రకటన పేరుతో బరితెగింపులకు దిగుతున్నారు. దేవీ దేవతల చేతిలో సిగరెట్టు ఉంచి అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. మరీ ముఖ్యంగా వుట్టగొడుగుల్లా వుట్టుకొస్తున్న యూట్యూబ్ ఛానల్స్.. స్మాల్ ఫిలిమ్స్ ద్వారా దేవీ దేవతలను అగౌరవపరుస్తున్న సన్నివేశాలు కోకకొల్లలుగా ఉన్నాయి. కాబట్టి వెండి తెర, బుల్లితెర, స్మాల్ ఫిలిమ్స్, యూట్యూబ్ ఛానల్స్ ద్వారా హిందుత్వం పై జరుగుతున్న దాడిని సెన్సార్ బోర్డ్ కట్టడి చేయాలి..చేయాల్సిన బాధ్యత కూడా వారిదే.! హిందుత్వం పై వివక్ష చూపే చర్యలు మానుకోవాలి. భావ స్వేచ్ఛ పేరుతో దేవీ దేవతలపై అసభ్య పదజాలంతో డబుల్ మీనింగ్ ప్రతిధ్వనించేలా దాడులకు దిగితే విశ్వహిందూ పరిషత్ చూస్తూ ఊరుకోదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాము. సున్నితమైన అంశాలపై స్పందించే సమయంలో సెన్సార్ బోర్డు అత్యంత చొరవ చూపాలని విశ్వహిందూ పరిషత్ సూచిస్తుంది. అవసరమనుకుంటే రచయితలు డైరెక్టర్లు, ప్రొడ్యూసర్లు, ఇతర చిత్ర పరిశ్రమ పెద్దలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఈ విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తుంది. ఈ మేరకు భారత సమాచార ప్రభుత్వానికి సంబంధించిన కేంద్ర చలనచిత్ర పరిశ్రమ డైరెక్టర్ శ్రీమతి షిఫలీ కుమార్ గారికి విశ్వహిందూ పరిషత్ నాయకులు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు. శుక్రవారం కవాడిగూడలోని సీజీవో కాంప్లెక్స్ లో షిఫలీ కుమార్ తో కలిసి చిత్ర పరిశ్రమలో జరుగుతున్న హిందూ వ్యతిరేక సంఘటనలపై చర్చించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వీరన్న గారి సురేందర్ రెడ్డి గారు, రాష్ట్ర కార్యదర్శి శ్రీ పండరీనాథ్ గారు, రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు గారు, నాయకులు ఎడ్ల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## హఫీజ్ పేట్‌లో యుజిడి పనులను పరిశీలించిన కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్

హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : హఫీజ్ పెట్ డివిజన్ లో ఎప్పటికప్పుడు ప్రజల నుండి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నామని కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు.శుక్రవారం హఫీజ్ డివిజన్ కొత్తకుంట చెరువు ,గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ లో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ స్థానిక ప్రజలతో పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో చెరువుల సుందరీకరణలో భాగంగా చెరువులో డ్రైనేజీ నీరు కలువకుండా భూగర్భ డ్రైనేజీ పనులను చేపడుతున్నామని కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు డివిజన్ లో ఏర్పడిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలోఆయన వెంట టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంగా రెడ్డి,హరి,మురళి,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా లింగంపల్లి శ్రీ శ్రీ శ్రీ గాలి పోచమ్మ దేవత విగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవం

### ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన విప్ ఆరెకపూడి గాంధీ,కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి శ్రీ శ్రీ శ్రీ గాలి పోచమ్మ దేవత విగ్రహ వునః ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ గాంధీ,కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా విప్ గాంధీ,కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లను అర్చకులు వేద మంత్రాల ఉచ్చరణ తో ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ శ్రీ ఆరెకపూడి గాంధీ గారు మాట్లా దుతూ అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో బాగుం డాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగరావు , శేరిలి ంగ ంపల్లి డివిజన్ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్ , మాదాపూర్ డివి జన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తెరాస సీనియర్ నాయకులు యా దగిరి గౌడ్, కృష్ణ యాదవ్, రమేష్ ,వేణు గోపాల్ రెడ్డి, నటరాజు, లింగం శ్రీనివాస్, రవి యాదవ్, కుమార్, బిట్టు గౌడ్ మరియు నరసింహ గౌడ్, మరి యు మాట్రిక్స్ ఆర్కిడ్స్ కుటుంబ సభ్యులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణయం మీదైతే.. భవిత పదిలమే : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : విద్యార్థులు సరైన నిర్ణయాలు తీసుకొని, పట్టుదలతో ఉన్నత శిఖరాలలో అధిరోహిస్తే మీ భవిష్యత్తు బంగారు భవిష్యత్తు మీదేనాని శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. గురువారం దుండిగల్ మున్సిపాలిటీ డి. పోచంపల్లిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మేడ్చల్ జిల్లా తెరాస పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు దాతల సహకారంతో రూపొందించిన నోటు వుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పద్మరావు, కౌన్సిలర్లు బొంగునూరి రామదేవి, బండారి మహేందర్, కోలా సాయియాదవ్, రాము గౌడ్, బేంబడి బుచ్చి రెడ్డి, గ్రామ పెద్దలు తలారి యాదగిరి, బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కొల్తూరు మల్లేష్, అనబోయిన వెంకటేష్, అనబోయిన రాజశేఖర్, పి రమేష్, నారాయణ గౌడ్, మైసయా గౌడ్ ఏగుల మహేందర్ యువ నాయకులు అనబోయిన శ్రీకాంత్, శ్రీనివాస్, కోలా మహేందర్, కే శ్రీధర్, పి రాజు, సందీప్, నవీన్, కే మహేష్, ఏ. లింగం, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విశ్వంబునందే ఉన్నత దేశం తల్లిభారతి

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః కవి రాజలింగం తెలంగాణ ఉద్యమనేత. దేశాభిమాని. ఆయన ఆజాదీకా అమృతమహోత్సవంను పురస్కరించుకుని రాసిన కవిత్వం మన కోసం... విశ్వంబునందే ఉన్నత దేశం తల్లిభారతి మన దేశకీర్తి. మనమందరమూ తన సంతానం పూలవనం ఆ నందనిలయం.విశ్వాన కీర్తికిరీ టం నిలబెట్టవలె కర్తవ్యం మనమందరం సంతానం రక్షించడమన ధర్మం (పల్లవి).సహజసిద్ధి పర్వతశ్రేణులు రక్షణదుర్గంలో హిమాలయాలూ గంగా యమున కావేరినది జీవనదులు ప్రాణదాతలు ఆ గంగ తీర్థజలమూ కల్పతరు వామృతమూ శాంతిదూతపథమూ ప్రశాంతచంద్రబిం బం(1).ఆధ్యాత్మికతకు పుట్టినిల్లూ దివ్యాత్మాయది భువి సందేశం సహజవనరులు సిరిససంపదలకు ఆలవాలం బంగరు భూమి అశోకచక్ర సాక్షం ప్రభోద సత్యమార్గం భిన్నత్వమందు ఐక్యం రాజ్యాంగ నీతిమార్గం(2).లాలాజలపతి గంగాధర్, మోతి ,నెహ్రూ,సర్దార్ పీవీలెందరో జాతిపితగాంధీ, శాసనపిత అంబేద్కరుల మార్గం శరణ్యం స్మరిస్తూ స్ఫూర్తినొందూ రక్షించు జన్మధన్యం మువ్వొన్నెజండ సాక్షం భారత్‌భాగ్యవిధాతా(3) –కవి రాజలింగం

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: RANGAREDDY DISTRICT: AT: L.B.NAGAR
O.S.NO. 966 OF 2022
BETWEEN:
1. Chembeti VenkayammaW/o. Late Kondaiah Aged about 53 Years, Occ: House wife,
2.Chembeti Gopal, S/o.Late Kondaiah Aged about 28 Years, Occ: Un-employee,
Both R/o.B-1002, Vanastalipuram, Opp. APSRTC Reservation Counter, N.G.O.s Colony, Vanastalipuram, Hyderabad, Rangareddy District.
...Plaintiffs.
AND
1. All Concerned
2. Tahsildar, Mandal Revenue Office, Balapur Mandal, Balapur, Rangareddy District.
3. Tahsildar, Mandal Revenue Office, Abdullapurmet Revenue Mandal, Abdullapurmet Rangareddy District.
4. Nuthalapati Brahmaiah S/o. Ramaiah, Aged about 52 Years, Occ: Business, R/o. Plot No.11, Sathavahana Nagar, Phase-II, Vanastalipuram,Hyderabad
...Defendants.
To
All Concerned.
Whereas the Plaintiff has instituted the above suit for declaration declaring them as the legal heirs of deceased Late Chembeti Kondaiah You are here by summon to appear in this Court in person or by pleader on 26-08-2022 at 10.30 'o' Clock to answer the same failing which the SUIT will be disposed of ex-party.
(By the order of the Hon'ble Court)
**Ravinuthula Gopi Mohan,**
Advocate, G-4, Goyal Residency,
SAINATH COLONY, VANASTALIPURAM,
HYDERABAD-500 070.

IN THE COURT OF HON'BLE V ADDITIONAL JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: UPPAL AT: L.B.NAGAR
O. S. No. 58 OF 2022
BETWEEN:
Beemidi Narsimha Reddy and others
...Plaintiffs
A N D
The Tahsildar and another
... Defendants
TO,
ALL CONCERN
The plaintiff filed the above suit seeking the Declaration to Declare the Plaintiffs as the legal heirs of the deceased BEEMIDI MALLAMMA, before the Hon'ble V ADDL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKJGIRI DISTRICT, UPPAL, AT: L.B.NAGAR IN O.S.NO.58 OF 2022 and the same is posted on 26.08.2022 at 10.30 AM for any objections from all the concerned. That in case of no objections received before the above said Hon'ble court, the matter will be decided on merits.
(BY ORDER OF THE COURT)
**V.BAPI REDDY**
Advocate
3-72,Godumakunta,
Keesara, Medchal-Malkjgiri District
9505778778

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH).
A.B.R.C.F. NO. 398 OF 2019
Between :
M/s. KAPIL CHITS (HYD) PVT. LTD. FPGT02J-50, PANJAGUTTA BRANCH
...DISPUTANT
AND
Mr. D. DEVENDER KUMAR & OTHERS
...OPPONENT
To,
1. Devender Kumar Dayaram, S/o. Late Dayaram, aged about 56 years, Occ: Messenger, Doordarshan Kendra, Ramanthapur, Hyd, R/o. Flat No. 21, Varalaxmi Nagar Colony, Badangpet, Hyderabad.
2. Kannaiah Pallteti, S/o. Babu Rao, aged about 52 years, Occ: Driver Gr-I, Doordarshan Kendra, Ramanthapur, Hyd, R/o. H. No. 6-3-164/12, Prem Nagar, Khairathabad, Hy-derabad.
3. Satyanarayana Kotari, S/o. Venkaiah Kotari, aged about 55 years, Occ: Messenger, Do-ordarshan Kendra, Ramanthapur, Hyd, R/o. H. No. 8-3-231/A/20, Sri Krishna Nagar, Yousufguda, Hyderabad.
4. Sajjad Hussain Syed, S/o. Mohd. Ali Syed, aged about 58 years, Occ: Driver Gr I, Doordarshan Kendra, Ramanthapur, Hyd, R/o. H. No. 9-2-64 & 65, Langerhouse, Golkonda, Hyderabad.
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. 6,021/-. You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 23-08-2022 at 03:00 PM filing which the matter will be decided exparte in accordance with law.
By order of the court.
**B.SRIHARI,** ADVOCATE, HYDERABAD.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH).
A.B.R.C.F. NO. 507 OF 2019
Between :
M/s. KAPIL CHITS (HYD) PVT. LTD. FPGS11F-22, PANJAGUTTA BRANCH
...DISPUTANT
AND
Mr. V. VIJAY KUMAR & OTHERS
...OPPONENT
To,
1. Mr. V. Vijayakumar, S/o. V. Satyanarayana, AGED ABOUT: 32 YEARS, OCC: Fireman Emp code. 2606449 Telangana State Disaster Response And Fire Service Dept. Secunderabad, R/o. H.No. 7-1-121/P, Near Ashok Yadav Hospital, Nagaram, Hyderabad,Telangana.
2. Mr. Surya Prakash, S/o. Nampalli. K, aged about 29 years,, Occ: Fireman Emp code. 2586593, Telangana State Disaster Response and Fore Service Dept. Secunderabad,R/o. 10-5-779/19/1/1, VenkatNagar, Tukram Gate, Secunderabad, Telangana.
3. Mr. Kiran Kumar Thalla, S/o. Praveen Kumar T, aged about 32years, Occ: Fireman Trainee, Emp code, 2611280 Telangana State Disaster Response and Fire Service Dept, Sec-bad, R/o. H No. 12-8-276/2, Allugaddabavi Mettuguda, Sec-bad, Telangana.
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. 27,171/-. You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 23-08-2022 at 03:00 PM filing which the matter will be decided exparte in accordance with law.
By order of the court.
**B.SRIHARI,** ADVOCATE, HYDERABAD.

## హైదరాబాదులో ప్రవాస్ 3.0 ఆధ్వర్యంలో

# భారతదేశ అతిపెద్ద ప్రజా రవాణా సమావేశం, ప్రదర్శన

- హైటెక్స్‌లో ఘనంగా ప్రారంభమైన ప్రవాస్ 3.0
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
- నేటితో ముగియనున్న ప్రజా రవాణా సమావేశం, ప్రదర్శన






హైదరాబాద్, మేజర్‌న్యూస్: భారతదేశ ఫ్లాగ్‌షిప్ ఈవెంట్ ప్రవాస్ 3.0 శుక్రవారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య ప్రాంతాల అభివృద్ధి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభించబడింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవాస్ కుటుంబముతో ఇక్కడ ఉండటం నాకేంతో సంతోషంగా ఉందని, ప్రజా గమన వాటాదారులు అందరిని ఒకే వేదికపై తీసుకొని వచ్చినందుకు బిఓసిఐని అభినందించారు. ప్రవాస్ దేశములోని ప్రజా రవాణా యొక్క అభివృద్ధి కొరకు పరిశీలన, ఆశయాల రూపకల్పన, సూత్రీకరణ కొరకు సహాయపడే ఒక గొప్ప వేదిక అని అన్నారు. ప్రవాస్ 3.0 భారతదేశములోని 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల నుండి 10000+ వ్యాపార సందర్శకులను, సమావేశములో 100+ నిపుణులైన వక్తలను అన్ని రంగాలలో ఉన్న 200+ ప్రవ ుఖ ప్రదర్శనకారులను ఆకర్షిస్తుందని, ఇందులో పాల్గొనే ప్రముఖ సంస్థలు ఆశోక్ లేలాండ్, టాటా మోటర్స్, వీఈ కమర్షియల్, రెడ్ బస్, భారత్ బెంజ్, మహింద్రా, ఒలెక్ట్రా, కుమిన్స్, ఫోర్స్ మోటర్స్, ఎక్సైడ్-లెక్లాంచ్, బ్లాక్ బక్ ఈవి, బిట్ల సాఫ్ట్‌వేర్, వాలియో, ఎస్ఎంఎల్, ఇంటెల్, కేపిఐటి, కింద్రిల్, పేటిఎం, ఐసిఐసిఐ బ్యాంక్ తదితరులు పాల్గొంటున్నారని ఈసందర్భంగా తెలిపారు. భారతదేశ ఫ్లాగ్‌షిప్ ఈవెంట్ ప్రవాస్ 3.0 యొక్క బస్ కార్ ఆపరేటర్ల సమాఖ్య సురక్షితమైన, చురుకైన, స్థిరమైన ప్రయాణీకుల గమనాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా కలిగి ఉంది. ఈ ఈవెంట్ యొక్క 3వ సమీక్ష ఫ్లీట్ యజమానులు, ఆపరేటర్లతో సహా ఓఈఎంలు, ప్రభుత్వం విధాన నిర్ణేతల నుండి మొత్తం ప్రజా రవాణా పర్యావరణ వ్యవస్థను ఒకచోటికి తీసుకొచ్చింది. ప్రవాస్ 3.0 మూడు రోజుల వేడుక. ఎనిమిది ముఖ్యమైన విభాగాలలోని ఇంటర్‌సిటి, ఇంట్రాసిటి, స్కూల్ బస్, ఉద్యోగుల రవాణా, పర్యాటక ఆపరేటర్లు, పర్యాటకుల క్యాబ్స్, మ్యాక్సి క్యాబ్స్ మరియు పిపిపి-ఎస్‌పివీలలోని భారతదేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ బస్ కార్ ఆపరేటర్లను ఒకచోట చేర్చింది. బిఓసిఐ చైర్మన్ జగ్‌దేవ్ సింఘ్ ఖాల్సా మాట్లాడుతూ విశాలమైన దేశం, అధిక జనాభా కారణంగా భారత దేశములో ప్రజా రవాణాపై తక్షణ శ్రద్ధ చూపవలసిన అవసరం ఉందని, ఈ రంగాన్ని పునరుద్ధరించి ప్రపంచములోనే ఉత్తమ రంగాలకు సమానంగా తీసుకొచ్చేందుకు పబ్లిక్, ప్రైవేట్ వాటాదారుల మధ్య సహకారము ఉండాలని, భారతదేశములో ప్రజా రవాణాను పునరుద్ధరించుటకు కీలక వాటాదారులందరిని ఒకచోటికి తీసుకొని వచ్చేందుకు ఒక వేదికను సృష్టించడము ప్రవాస్ ద్వారా మేము చేస్తున్న ప్రయత్నం అని ఈసందర్భంగా అన్నారు.

## మజీద్ బండ అపర్ణ సెరెనా సీనియర్ సిటిజెన్‌లకు బస్సు సౌకర్యం కల్పించాలి

### హెచ్‌సియు బస్సు డిపో మేనేజర్‌ను కోరిన బిజెపి నాయకులు రవికుమార్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : మజీద్ బండ అపర్ణ సెరెనా సీనియర్ సిటిజెన్ లకు బస్సు సౌకర్యం కల్పించాలని బిజెపి నాయకులు రవికుమార్ యాదవ్ శుక్రవారం హెచ్ సి యు బస్సు డిపో మేనేజర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ చుట్టు పక్కల అపార్ట్మెంట్ వాసులకు వృాఎద్దులకు బస్సు సౌకర్యం లేక చాల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రతిరోజు డిపో నుండి ఉదయం 8 గంటల నుండి 10 గంటల మధ్య రాయదుర్గం నుండి మియాపూర్ మెట్రో స్టేషన్ వరకు బయలుదేరే బస్సులను, అంతేకాకుండా సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల సమయంలో మియాపూర్ మెట్రో స్టేషన్ నుండి వయా లింగంపల్లి, రాయదుర్గం నుండి లింగంపల్లి కి వచ్చే బస్సులను అపర్ణ సెరీనా మీదుగా బస్సులను నడపాలని రవికుమార్ యాదవ్ బస్సు డిపో మేనేజర్ ను కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన మేనేజర్ వీలైనంత త్వరలో బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంచర్ల ఎల్లేష్ , వినోద్ యాదవ్, బాబు ముదిరాజ్, రామకృాఎష్ణారెడ్డి, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండండి : ఎమ్మెల్సీ

దుందిగల్ మేజర్ న్యూస్ : వర్షాకాలాన్ని దృాఎష్టిలో పెట్టుకొని, ప్రజలకు విద్యుత్ వల్ల ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ, ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని మేడ్చల్ జిల్లా తెరాస పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు విద్యుత్ అధికారులకు సూచించారు. శుక్రవారం విద్యుత్ శాఖాధికారులు శంభీపూర్ లోని కార్యాలయంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జీ. సురేష్ రెడ్డి, డీఈ నర్సింహారెడ్డి, ఏడీఈ బాలకృాఎష్ణ, ఏఈ వెంకట్రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనుల పరిశీలన

### కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీ నగర్ ఇ బ్లాక్‌లో కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్ నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్ మాట్లాడుతూ కోట్ల రూపాయల నిధులతో అల్లాపూర్ డివిజన్‌ను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారంతో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, ఇండోర్ స్టేడియంలు, పార్కులు ఇలా అన్ని బస్తీల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మల్లేష్, నరసింహా రెడ్డి, శ్రీనివాస్, మల్లేష్ యాదవ్, గణపతి, అస్లాం, శివ, సలావుద్దీన్, షమ, స్వరూప దితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ ఆర్తులకు చేయూత

### హైదరబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): అనారోగ్యం బారిన పడి వైద్యం చేయించుకోలేని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు చేస్తుందని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మనసుతో రాష్ట్ర ప్రజలకు నేనున్నానని భరోసా కల్పిస్తూ వారికి వైద్యపరంగా ఎటువంటి ఇబ్బందులు రాకుండా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేస్తూ వారికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా తార్నాకలోని తన నివాసంలో సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధితులు కుమారి టీ ప్రియాంకకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటియుసి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మోతే శోభన రెడ్డితో పాటు బాధిత తండ్రి కొమరయ్య, తల్లి లక్ష్మీ పాల్గొన్నారు.

## నిరుపేదల అభ్యున్నతికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ నేతృాఎత్వంలో ఎన్నో అభివృాఎద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదల అభ్యున్నతికి నిరంతరం కృాఎషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కురుమ యువ చైతన్య సమితి సభ్యులు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ను తన నివాసం వద్ద కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చింతల్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ లో నివాసం ఉంటున్న స్వరూప ఇల్లు ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు కూలడంతో ఎమ్మెల్యే పది వేల ఆర్థిక సాయాన్ని అందించారు. కాగా శుక్రవారం కెవైసిఎస్ సభ్యులు కూడా ముందుకొచ్చి రూ.30 వేల ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా తన నివాసం వద్ద కార్యాలయంలో స్వరూపకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కొండే శ్రీకాంత్ కురుమ, ఫీర్జాది గూడ కార్పొరేటర్ కౌడే పోచయ్య కురుమ, సీనియర్ నాయకులు సయ్యద్ రషీద్, మారయ్య, ప్రధాన కార్యదర్శి గోరిగే నర్సింహా, కొత్తూరి చంద్రమౌళి కురుమ, గౌడ్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలి ఏరియా ఆసుపత్రి ఘటనలో బాధ్యులైన డాక్టర్లను వెంటనే సస్పెండ్ చేయాలి

● బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి ● రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, కార్పోరేటర్ లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల మహిళ ప్రసవ సమయంలో సరైన వైద్యం అందక పుట్టిన శిశువు మరణించిన ఘటనకు బాధ్యులైన డాక్టర్లను వెంటనే సస్పెండ్ చేసి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు సామ రంగారెడ్డి, స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిలు డిమాండ్ చేశారు. ఏరియా ఆసుపత్రిలో జరిగిన ఘటనకు బాధ్యులైన వైద్యులను సస్పెండ్ చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తు గిరిజన సంఘాలు, బాధిత కుటుంబ సభ్యుల బంధువులతో ఏరియా ఆసుపత్రి ఎదుట జరుగుతున్న ధర్నా కార్యాక్రమానికి సామ రంగారెడ్డి, కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, బిజెపి నాయకులు పాల్గొని సంఘీబావంప్రకటించారు. అనంతరం జరిగిన ఘటన విషయాన్ని బాధితు కుటుంబ సభ్యులను అడిగి వివరాలు తెలుసుకోవడంతో పాటు బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలోనే ప్రతి నెల పరీక్షలు చేయించుకుంటు గర్భిణి సరిత కడుపులో నొప్పి వస్తుందని వైద్యులను సంప్రదిస్తే మొదట సాధారణ నొప్పులని, తర్వాత పరీక్షలు చేసి ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకొని డెలివరీ సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి ఒక నవజాత శిశువు మృతికి కారకులయ్యారన్నారు. ఆసుపత్రిలో 24 గంటలు అందుబాటులో ఉండాల్సిన ఆర్.ఎమ్.ఓ లేకపోవడం వల్లనే ఈ ఘటన జరిగిందని ఆయన ఆరోపించారు. గతంలోకూడా ఇలా రెండు పర్యాయాలు జరిగితే డిఎమ్‌హెచో కూడా పట్టించుకోలేదని సామ రంగారెడ్డి వివరించారు. సుమారు 5 జిల్లాల ప్రజలకు సేవలు అందించే ఇంత పెద్ద ఆసుపత్రిలో కనీసం ఆపరేషన్ చేసే సమయంలో బ్లడ్ స్టోరేజి లేక పోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఆసుపత్రిలో పోస్ట్ మార్టంచేయరు కాని సిబ్బంది ఉంటారని, ల్యాబ్‌లు ఉంటాయి కాని ల్యాబ్ టెక్నీషియన్‌లు ఉండరని, సుదూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులు, రోగి బంధువుల వాహనాలకు మాత్రం పార్కింగ్ ఫీజు నిర్భంద వసూళ్లు ఉంటాయని ఎద్దేవా చేశారు. ఆసుపత్రి అభివృద్ధి చైర్మన్‌గా ఉన్న ఎమ్మెల్యే సిబ్బందిని సమన్వయం పరచడంలో పూర్తిగా వైఫల్యం చెందారని, రోగులకు సేవలు అందకున్నా ప్రజలు చనిపోతున్నా కూడా పట్టించుకోవడం లేదని విమర్శించారు. గర్భిణీ స్త్రీలు టెస్ట్ కోసం వస్తే కమీషన్ ల కోసం వారిని ప్రైవేట్ డయాగ్నిస్టిక్ సెంటర్‌లకు పంపిస్తున్నారని ఆరోపించారు. డాక్టర్ ఝాన్సీ, ఆర్ఎమ్ఓ నాగవర్ధన్‌బాబు గత 16 సంవత్సరాలుగా ప్రమోషన్ వచ్చినా వద్దంటు ఆసుపత్రిని వదలకుండా తిష్టం చేస్కోని కూర్చున్నారంటే కేవలం కమీషన్ల కోసమేన న్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఘటనకు బాధ్యులైన వారిని కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఈ సందర్భంగా సామ రంగారెడ్డి, మొద్దు లచ్చిరెడ్డిలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సభ్యులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, నాయకులు కొత్ర రవిశంకర్, నూతి శ్రీనివాస్, జైపాల్‌రెడ్డి, కృష్ణంరాజు, కిషోర్, రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్టితో ప్రజలపై భారానికి నిరసనగా రాజ్ భవన్ ముట్టడి : సురేష్ నాయక్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: భారత ప్రధాని నరేంద్ర మోడీ కార్పోరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ వారి ఆలోచనలు, సూచనల మేరకు భారతదేశ రాష్ట్రాల ప్రజలను మోసం చేస్తున్నారని తెలుపుతూ జీఎస్టీని రద్దు చేయాలని సత్యంరావు అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నా కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ నుండి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ నగేష్ నాయక్, అధ్యక్షులు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ నల్లధనాన్ని వెనక్కి తీసుకు వచ్చి ప్రతి ఒక్కరి 'ఈ' అకౌంట్లో డబ్బులు వేస్తానని చెప్పి, చిన్నవిగా నోట్లు ముద్రించి కార్పొరేట్ కుటుంబ సభ్యుడిగా మారిపోయాడని, జీఎస్టీని పెట్టడం వలన సూపర్ మార్కెట్ నుంచి మొదలు కొని చిన్న కారు మార్కెట్ దుకాణదారులు వరకు జిఎస్‌టి ద్వారా నిత్యవసర వస్తువులు అధికంగా పెరిగిపోతున్నాయని ఆరోపించారు. గ్యాస్, మధ్యతరగతి కుటుంబాలు వాడే సబ్బు నుంచి చూసుకుంటే ప్రతి ఒక్క వస్తువు పై భారం మోపుతున్నారని మండిపడుతూ అందుకు నిరసనగా ధర్నా కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ప్రజలకు ఎలాంటి భారం వేయకుండా పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీగా ప్రతి ఒక్కరి గుండెల్లో నిలిచి ఉంటుందని, దేశ ప్రజలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వం కోసం ఎదురు చూస్తున్నారని సురేష్ నాయక్ ఈసందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణవాదులు కాంగ్రెస్‌తో కలిసి రండి : నర్సారెడ్డి భూపతిరెడ్డి




దుండిగల్ మేజర్ న్యూస్ : తెలంగాణవాదులు కాంగ్రెస్తో కలిసి రావాలని టిఆర్ఎస్, బిజెపి చేస్తున్న దోపిడీని అడ్డుకోవాల్సిన బాధ్య త మనపై ఉందని ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి పిలువునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకు పెట్రోల్ ధరలు పెరిగిపోతున్నాయని, సామాన్యుడికి అందనంత ఎత్తుకు పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతుండటంతో ఆందోళనలు చెందుతున్నారని అన్నారు. పెరుగుతున్న పెట్రోల్ ధరలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందేనని తెలిపారు. దేశంలో తీవ్రమైన ఆర్థిక మాంద్యం, అడ్డగోలుగా పెరిగిన నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపు, జీఎస్టీ పెంపు, నిరుద్యోగం, అగ్నిపథ్, రాష్ట్రంలో వరదలు తదితర అంశాలపై ఏఐసీసీ పిలువు మేరకు రాజభవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా ఇందిరాపార్క్ ధర్నా చౌక్ ప్రదర్శనకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీతో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు పరశురాం గౌడ్, డీసీసీ ఆర్గనైజింజ్ సెక్రటరీ సాల్మన్ రాజు, యువజన కాంగ్రెస్ నాయకులు కుంటు సుమన్, జీవన్, మిద్దెల సీతారాం రెడ్డి, బైండ్ల దయానంద్, అక్బర్, అజీజ్, ఎన్బిఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నేడు ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 వరకు 33/11 కెవి ప్రశాంతి హిల్స్ సబ్ స్టేషన్ నుంచి 11 కెవి మిథిలా నగర్ ఫీడర్ 11 కెవి లైన్ అడ్డంగా వచ్చినటువంటి చెట్ల కొమ్మలను తొలగించడం ఉన్నందున ఆర్కె టౌన్షిప్, మిథిలా నగర్ మొత్తం ఏరియా ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని సబ్ డివిజన్ జీడిమెట్ల, ప్రగతి నగర్ సెక్షన్, ఏఏఈ ఆపరేషన్, ఆర్. వెంకట్ రామ్ రెడ్డి తెలియజేశారు. అలాగే 33/11 కెవి అలీఫ్ సబ్ స్టేషన్ నుండి మధ్యాహ్నం 02:00 నుండి సాయంత్రం 05:00వరకు 11 కెవి ఆర్ జి కే ఫీడర్ ఫీడర్ల లైన్ ఈ క్రింది ప్రాంతాలకు న్యూ విజేత, సాయి నగర్ రోడ్, వాసవి లే అవుట్, జగన్ స్టూడియో, ప్రశాంతి హిల్స్, శ్రీలక్ష్మి లే అవుట్ విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

# శ్రీశ్రీశ్రీ కామాక్షి సమేత ఏకాంబరేశ్వర స్వామి దేవాలయంలో వైభవంగా వరలక్ష్మి వ్రతం



పవిత్ర శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని కేపిహెచ్బి కాలనీ రోడ్డు నెంబర్ మూడు లో గల శ్రీశ్రీశ్రీ కామాక్షి సమేత ఏకాంబరీశ్వర స్వామి దేవాలయంలో శవరలక్ష్మి వ్రతం వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ పీవీ శ్రీరమణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు కొనసాగాయి. మహిళలు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని కామాక్షమ్మగా ప్రత్యేకంగా పూజించి డబ్బుల నోట్లతో అందంగా అలంకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహిళలచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు కుంకుమార్చన నిర్వహించారు.

శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాధవరం కాలనీ నారాయణ విద్య సంస్థ విద్యార్థులు, ,ఉపాధ్యాయులు..



# ఏనోన్ మినిస్టర్స్ ట్రస్ట్ సేవలు భేష్

## హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): ఏనొన్ మినిస్ట్రీస్, ట్రస్ట్ 33వ వార్షికోత్సవ సందర్భంగా తార్నాకలోని ఏనాన్ చర్చ నిర్వహించిన ఉచిత వైద్య మరియు రక్తదాన శిబిరాన్ని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 33 సంవత్సరాలుగా పేదలకు నిరంతర ఉచిత వైద్యం, ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేస్తున్న ఏనోన్ మినిస్టర్స్ ట్రస్ట్ వారికి అభినందనలు తెలియజేస్తూ, ఇలాంటి సేవ కార్యక్రమాలను ఇక ముందు కూడా కొనసాగిస్తూ నిరుపేదలకు చేయూతగా ఉండాలని తెలిపారు. ప్రజలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాని సద్వినియోగం చేసుకోవాలని, వారి ఆరోగ్యం పట్ల జాగ్రతగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీటీయుసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి, చర్చ పాస్టర్ సుదర్శన్, తెరాసా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో హోల్‌సేల్ చేపల మార్కెట్

## ● నిర్మాణానికి గల అవకాశాలను అధ్యయనం చేయండి ● మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : నిజామాబాద్ పట్టణంలో అత్యాధునిక వసతులతో కూడిన హోల్ సేల్ చేపల మార్కెట్ ను నిర్మించడానికి గల అవకాశాలపై అధ్యయనం చేయాలని పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృాఎద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మత్స్య శాఖ అధికారుఉలను ఆదేశించారు. శుక్రవారం మాసాబ్ ట్యాంక్ లోని తన కార్యాలయంలో నిజామాబాద్ జిల్లాకు చెందిన పలువురు మత్స్యకారులు పలు సమస్యలపై మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మత్స్య శాఖ కు చెందిన స్థలంలో అత్యాధునిక హోల్ సేల్ చేపల మార్కెట్ నిర్మాణం చేపట్టేందుకు ఉన్నతస్థాయి అధికారులతో ఒక కమిటీ వేసి స్థల పరిశీలన చేసి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని మత్స్య శాఖ కమిషనర్ లచ్చిరాం భూక్యా ను మంత్రి ఆదేశించారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ తో పాటి ఇతర నీటి వనరుల ద్వారా పెద్ద ఎత్తున చేపల ఉత్పత్తి జరుగుతుందని, ఇక్కడ మార్కెట్ చేపల నిర్మాణం జరిగితే ఈ పరిసర ప్రాంతాల్లో అత్యధిక సంఖ్యలో ఉన్న మత్స్యకారుల కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. అంతేకాకుండా కోల్డ్ స్టోరేజీ నిర్మాణం కూడా చేపట్టడం వలన పొరుగున ఉన్న కర్నాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు చేపలను ఎగుమతి చేసే అవకాశం ఉంటుందని, తద్వారా ఈ ప్రాంతం మత్స్య రంగానికి ఒక హబ్ గా అభివృాఎద్ధి చెందే అవకాశం ఉందని చెప్పారు. ఇప్పటికే బేగంబజార్ లో హోల్ సేల్ చేపల మార్కెట్ ను ఎంతో అద్భుతంగా నిర్మించిన విషయాన్ని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత కులవృా ఎత్తులను ప్రోత్సహించే విధంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. కులవృాఎత్తి పై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారిని ఆర్ధికంగా, సామాజికంగా అభివృాఎద్ధి లోకి తీసుకురావాలనేది ముఖ్యమంత్రి ఆలోచన అని పేర్కొన్నారు. ఆ ఆలోచనలలో భాగంగా ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. వీటితో పాటు మత్స్యకారులకు అదనపు ఆదాయం సమకూర్చాలనే ఉద్దేశంతో దేశంలో ఎక్కడా లేని విధంగా రొయ్య పిల్లలను కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. రాష్ట్రంలోని అన్ని నీటి వనరులలో ఉచితంగా చేప పిల్లలను విడుదల చేసిన ఫలితంగా రాష్ట్రంలో మత్స్య సంపద గణనీయంగా పెరిగిందని మంత్రి చెప్పారు. మత్స్యకారులు చేపలను విక్రయించుకోవడానికి 800 కోట్ల రూపాయల వ్యయంతో సబ్సిడీ పై వివిధ రకాల వాహనాలను పంపిణీ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఇవే కాకుండా అన్ని జిల్లా కేంద్రాలు, మున్సిపల్ కేంద్రాలలో అన్ని వసతులతో కూడిన చేపల మార్కెట్ ల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. మత్స్యకారులు కూడా ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని మరింత అభివృాఎద్ధి చెందాలని సూచించారు. అంతేకాకుండా తమ పిల్లలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెసిడెన్షియల్ స్కూల్స్ లో చేర్పించి విద్యావంతులను చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేశిని మల్లయ్య పలువురు మత్స్యకారులు పాల్గొన్నారు.

# చట్టం తన పని తాను చేసుకుపోతుంది అడ్డు వస్తే అంతే

## ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలి... కొట్టకూడదు



సిటీ క్రైమ్ మేజర్ న్యూస్ : నెంబర్ ప్లేట్ సరిగ్గా లేకుండా పెండింగ్ చలానాలు చెల్లించకుండా దాదాపు పది సంవత్సరాలు గడిపేసి వాహనానికి ఒక్క పేపర్ కూడా లేకుండా నిర్మొహమాటంగా తిరిగిస్తూ పోలీసులకు చిక్కి అబస్ ఫాలో అవుతున్న సంఘటనలు చాలా జరిగాయి అయితే గురువారం జరిగిన ఒక సంఘటన ప్రజలను అధికారులను నివ్వెరిపోయే విధంగా చేసింది అదేంటంటే కూకట్పల్లి ట్రాఫిక్ సిఐ బోస్ కిరణ్ తన డ్యూటీలో భాగంగా ట్రాఫిక్ ను సడలించుకుంటూ ఒక బైకు ఆపడం జరిగింది. ఆ బైకు ఓం ప్రకాష్ అనే వ్యక్తి అతడు బైకు ఆపిన వెంటనే దిగి ఏం కావాలి అని పెండింగ్ చలానాలు పూర్తి చేయమని బండికి సంబంధించిన పేపర్లను చూపించమని అడగడంతో ఈ సంఘటన చోటుచేసుకుంది. డ్యూటీకి ఆటంకం తొలగిస్తూ దాదాపు రెండు గంటల సేపు ఇబ్బంది పెట్టడంతో ఒకింత ఆవేశానికి వచ్చి చిన్నగా కొట్టడం జరిగింది. .చేయి చేసుకోవడం అనేది తప్పు కదా అని ట్రాఫిక్ సిఐ ని అడగగా ఆయన ఇచ్చిన సమాధానం ఈ విధంగా ఉంది, ట్రాఫిక్ డ్యూటీ చేసేటప్పుడు చలానాలు కట్టమని చెప్పి బండి పక్కకు ఆపి మేము వేరే పని చేసుకుంటామని డబ్బులు వెబ్సైట్లో కట్టి బండి తీసుకొని వెళ్ళిపోవడం ప్రతి ఒక్కరు చేసే పని. కానీ ఈ వ్యక్తి డబ్బులు కట్టకుండా బండి పేపర్లు లేకుండా పది సంవత్సరాల నుంచి ఎందుకు తిరుగుతున్నారు అని అడిగితే దానికి సమాధానం చెప్పలేదు ,పైగా నేను అడిగే ప్రశ్నలకు మాట్లాడే మాటలకు ఫోన్లో రికార్డింగ్ చేస్తూ వీడియోలు తీస్తూ నేను చేసే డ్యూటీకి ఆటంకం కలిగిస్తూ దాదాపు రెండు గంటల సేపు ఇబ్బంది పెట్టడంతో ఒకింత ఆవేశానికి వచ్చి చిన్నగా కొట్టడం జరిగింది. ఆ వాహనదారుడు దానిని వీడియోలు తీసి యూట్యూబ్లోనూ ఇతర ఛానల్లోనూ పంపించడం జరిగిందని ఆయన చెప్పారు, నేను కొట్టాలని కానీ అతన్ని ఇబ్బంది పెట్టాలని కానీ ఎక్కడ ఆలోచన లేదని ఎక్కువసేపు డ్యూటీ కి అంతరాయం కలిగిస్తూ ఫోటోలు తీయడం వల్ల విసుగెత్తి చిన్నగా చేయి చేసుకోవడం జరిగిందని, అంతే తప్ప నేను ఎటువంటి తప్పు చేయలేదని ఆయన చెప్పుకొచ్చారు,డ్యూటీకి అంతరాయం కలిగించే వారిపై చర్యలు తీసుకోవచ్చుని కానీ కొట్టకూడదని తెలిసినప్పటికీ ఆ సమయంలో అతను చేసిన పనికి అలా జరిగిందని ఆయన బాధతో చెప్పారు

# ప్రభుత్వం స్పందించి వీఆర్‌ఏ డిమాండ్లను పరిష్కారం చేయాలి

కల్వకుర్తి మేజర్ న్యూస్ :ప్రభుత్వం స్పందించి వీఆర్ఏల డిమాండ్లను పరిష్కారం చేయాలని డిప్యూటీ తాసిల్దార్లు హరిందర్ రెడ్డి, రాఘవేందర్ అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏల చేపట్టిన నిరవధిక సమ్మె 12వ రోజుకు చేరుకుంది, ఈ సందర్భంగా సమ్మెకు సంఘీభావం తెలుపుతూ వారు మాట్లాడారు, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వీఆర్ఏల సమస్యలపై స్పందించి పరిష్కరించాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్లు నజీర్, నవీన్, జూనియర్ అసిస్టెంట్లు భరత్ అవినాష్, ఆర్ఐ లు ఈశ్వర్ రావు, రాహుఫ్, రమేష్, వీఆర్ఏలు రమేష్, లక్ష్మణ్, విష్ణు, రాజు, రాధిక, పుష్పా, నరేందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తా : కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



హైదర్ నగర్, మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తునని స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్ లో నూతనంగా నిర్మించిన డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణాన్ని పనులను కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేసి అందుబాటుకు తీసుకురావాలని అన్నారు. అదేవిధంగా జిహెచ్ఎంసి, జలమండలి అధికారులతో ఫోన్లో మాట్లాడి నూతన డ్రైనేజీ లైన్ నాణ్యత ప్రమాణాలు పాటించాలని పనులను త్వరిగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అలాగే బస్తి వాసుల కోరిన విధంగా పది మీటర్ల లైన్ పొడిగించి కలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, ఉపాధ్యక్షులు కాశినాథ్ యాదవ్, వాసుదేవరావు, గురునాథం, వెంకటకృాఎష్ణ, యాదయ్య, పద్మ, అండాలు, బాబులాల్, గోపాల్, కాశప్పా తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లోని సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమిస్తా కార్పొరేటర్ పండల సతీష్ గౌడ్

### దీన్ దయాల్ నగర్ ముంపు ప్రాంతాల్లో పర్యటించిన కార్పొరేటర్



బాలానగర్, మెజర్ న్యూస్ కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నానని స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని దీన దయాల్ నగర్ కురుస్తున్న భారీ వర్షాలకు బస్తీ జలమయం అవుతున్నాయని స్థానిక కాలనీవాసులు కార్పొరేటర్ దృాఎష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన ప్రత్యేక చర్యలు తీసుకోవడానికి శుక్రవారం స్థానిక బస్తీ సంఘం అధ్యక్ష కార్యదర్శులతో బస్తీ పెద్దలతో ఏఈ పవన్ తో కలిసి పర్యటించారు. ప్రధాన రహదారి ఉందో ఆ దారివెంట వరద నీరు భారీగా చేరి దీన్ దయాల్ నగర్ బస్తీ కిందకు ఉండడం తో నీరంతా బస్తీలకు చేరుతుందని స్థానిక నాయకులు కార్పొరేటర్ సతీష్ గౌడ్ దృాఎష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ ఏఈ తో పరిస్థితిని సమీక్షించి ప్రధాన రహదారి వెంబటి వర్షపు నీరు వెళ్లడానికి వేరుగా కాలువను ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. అదేవిధంగా బస్తిలో కూడా రోడ్డును హైట్ పెంచమని స్థానికులు కోరడం జరిగింది అని అన్నారు. అతి త్వరలో ఈ రెండింటికి సంబంధించిన చర్యలు తీసుకొని ముంపుకు గురి కాకుండా చర్యలు తీసుకుంటామని స్థానిక నాయకులకు కార్పొరేటర్ సతీష్ గౌడ్ హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రజా సమస్యలను దృాఎష్టిలో పెట్టుకొని సాధ్యమైనంత త్వరగా శాశ్వత పరిష్కార చూపించేందుకు కృాషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు సతీష్, సాయిలు, సుదర్శన్ రెడ్డి, మహేందర్, అశోక్, రాజేశ్వర్ రెడ్డి, హరి, నాని పాల్గొన్నారు.

టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి నారా లోకేష్‌లపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న విజయ సాయి రెడ్డి ఇతరులపై ఖఠిన చర్యలు తీసుకోవాలని వెస్ట్‌జోన్ డీసీపీకి పిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ, జూబ్లిహిల్స్ నియోజకవర్గం ఇన్‌చార్జి జీవీజీ నాయుడు, టీడీపీ బృందం పాల్గొన్నారు.

**– బోరబండ, మేజర్‌న్యూస్**

